1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

గురువారం | మే 09, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కట్టంగూర్



భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలోని 195 పోలింగ్ బూత్ లో బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోశిక అంజన్‌కుమార్,రెడ్డిపల్లి వీరస్వామి, కాపుగంటి నరేష్, చిక్కులనవీన్,చిక్కుల లింగయ్య, మేకలసా ంబయ్య, గంటకంపు లింగయ్య, అక్బర్ సలీం, చెరుకు శివ, ఎరుకల సత్యనారాయణ, ముషం ఉమేష్, పోగులు చంద్రయ్య కొంపెల్లి సైదులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-నకిరేకల్



సీపీఐ(ఎం) భువనగిరి అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు కోసం ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని నడిగూడెం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ మోడీ గ్యారెంటీ అనే పేరుతో ఓటర్లని మభ్యపెడుతున్నాడన్నారు. రైతు పక్షపాతిని అని చెప్పుకునే వ్యక్తి నాలుగు నల్ల చట్టాలను తీసుకువచ్చి అనేక మంది రైతుల ప్రాణాలు బలిగొన్నాడన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి సైదులు, చిట్టిపాక విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ ఓడిపోతేనే దేశానికి రక్షణ

- ముఖ్య కార్యకర్తల సమావేశంలో జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మూడవసారి మోడీ గెలిస్తే దేశాన్ని అమ్మేస్తారని, మోడీ ఒడిపోతేనే దేశానికి రక్షణ ఉంటుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సీపీఐఎం కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం దేశంలో ఉన్న ప్రభుత్వ ఆస్తులను సంపదను దోచుకున్నారని బడా బాబులకు దోచి పెడుతున్నాడని ఆరోపించారు. మూడోసారి మోడీ గెలిస్తే దేశాన్ని అమ్మేస్తాడని దేశ పరిరక్షణ కోసం బిజెపి మోడీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమికి ప్రజల ఆదరణ పెరుగుతుందని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి పార్లమెంటుకు పంపాలన్నారు. దేశంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి అత్యధిక మెజార్టీ తీసుకురావాలని కోరారు. ఈనెల 11న అన్ని మండల కేంద్రాలలో రఘువీర్ రెడ్డి గెలుపు కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించాలని కోరారు. 19న సుందరయ్య వర్ధంతి ఉందని దానిని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, గాదె పద్మ, వినోద్ నాయక్, తిరుపతి రామ్మూర్తి, వరలక్ష్మి, పరుశురాములు, ఎండి అంజాద్, పాదురీ శశిధర్ రెడ్డి, నాయకులు ఊర్మిల, పిల్లుట్ల సైదులు, రొండి శ్రీనివాస్, గోవర్ధనా, సత్యనారాయణ రావు, పాల్వాయి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటాం

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



అకాల వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని పూర్తిస్థాయిలో ఆదుకుంటామని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే బాధ్యత తమదేనని, ఆగస్టు 15లోగా రెండు లక్షల ఋణమాఫీ చేస్తామని త్వరలోనే జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలను కేటాయిస్తామని రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.నామీద ఉన్న కోపంతో జిల్లాపై పూర్తిస్థాయిలో వివక్ష చూపారు. మోడీ వలన డెవలప్ అయింది అదాని, అంబానీలు మాత్రమే.కేంద్రంలో ఇండియా కూటమి ఖచ్చితంగా ఆధికారంలోకి వస్తుంది. రైతుబంధు విషయంలో గత ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను చెల్లించామన్నారు. మీడియా మిత్రులు కూడా ఎన్నికల్లో కాంగ్రెస్ కు సపోర్ట్ చెయ్యాలని కోరారు. బీఆరెస్ అంటే దుకాణం బంద్దైన రాష్ట్ర సమితని బీఆరెస్ గురించి మాట్లాడి నేను సమయం వృధా చేసుకోనని అన్నారు.మోదీ హయాంలో అవినీతి పరాకాష్టకు చేరుకుంది.దేశంలో పెట్రోల్,డీజిల్ ధరలు పెరగడం తప్ప తగ్గిన దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. పేద, మధ్య తరగతి వారు మోడీ ప్రభుత్వ నిర్ణయాల వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు.ఎన్నికల్లో లబ్ది పొందేందుకు మతాలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు.ముస్లిం రిజర్వేషన్లు రద్దు చెయ్యాలని బీజేపీ యత్నిస్తుందని ఆరోపించారు.పాపులేషన్ ప్రకారం రిజర్వేషన్లు కెటాయించాలని,మోడీ మళ్ళి అధికారంలోకి వస్తే పూర్తిస్థాయిలో నియంతృత్వ పాలన కొనసాగుతదని అన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి ఖచ్చితంగా ఆధికారంలోకి వస్తుందని రాష్ట్రంలో 14 సీట్లు గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. మూడు రోజుల ప్రచార సమయం ఉంది. కార్యకర్తలు కష్ట పడి పనిచేసి నల్గొండ నియోజక వర్గం పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ రఘువీర్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలి

నవతెలంగాణ-కేతెపల్లి

ధరలను అదుపు చేయలేని బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని సీపీఐఎం జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చినవెంకులు అన్నారు.కేతపల్లి మండలంలోని తుంగతుర్తి గ్రామంలో సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ జహంగీర్‌ను గెలుపను కాంక్షిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బొజ్జ చినవెంకులు మాట్లాడుతూ ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. దీనివల్ల ప్రజలు నిత్యావసర వస్తువుల కొనుగోలులో విపరీతమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.రోజురోజుకు వంట నూనెలు, పప్పుధాన్యాలు, ఇతర నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగి ప్రజలపై భారం పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్థుమారయ్య, మండలనాయకులు కుకుట్ల శోభన్‌బాబు, శ్రీనివాస్ రెడ్డి, బయ్య వెంకన్న, బయ్య నాగయ్య, గండమల్ల వీరయ్య, భయ్య పూలమ్మ, చిత్తమల్ల భిక్షం, బొప్పని జానయ్య, మర్రి సోమయ్య పాల్గొన్నారు.

మాదిగల మద్దతు బీఆర్ఎస్‌కే

- మాదిగల ద్రోహి రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



మాదిగల మద్దతుబీఆర్ఎస్ పార్టీకేనని, మాదిగల ద్రోహి రేవంత్‌రెడ్డి అని ఎమ్మార్పీఎస్ నల్లగొండ అధ్యక్షులు మారపాక నరేందర్ మాదిగ అన్నారు. మాదిగలను అణిచివేస్తున్న కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్తామని పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మాదిగలను తీవ్రంగా అణిచివేస్తున్నదని, రేవంత్ రెడ్డి మాదిగల ద్రోహి అని అన్నారు.రేవంత్‌రెడ్డికి ఈ ఎన్నికలలో గోరి కట్టాలన్నారు.ఎస్సీ ఎస్టీ..వర్గాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నదన్నారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ పేద వర్గాల వారు పార్లమెంట్ ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. నల్లగొండలో కంచర్ల కృష్ణారెడ్డి విజయానికి ఎమ్మార్పీఎస్ పని చేస్తుందని చెప్పారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు నకిరేకంటి అంజయ్యమాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగతదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుతో గేదె మృతి

నవతెలంగాన-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని పెద్ద కాపర్తి గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పిడుగు పడి మైల లింగయ్య అనే రైతుకు చెందిన పశువులు మృతి చెందగా, వికలాంగుడైన లింగయ్య తన జీవనాధారమైన పశువుల పాలమ్ముకొని జీవనం సాగిస్తున్నారు. గేదెలు అకస్మాత్తుగా చనిపోవడంతో అతనికి జీవనాధారం కోలిపోయినాడు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశం మేరకు ఆర్ఐ, జూనియర్ అసిస్టెంట్ పంచనామా చేసి రిపోర్టును కలెక్టర్‌కు అందజేస్తామని చెప్పారు. ప్రభుత్వ జీవో ప్రకారం నష్టపరిహారం అందేవిధంగా చేస్తామని అధికారులు తెలిపారు. రైతును పరామర్శించిన వారిలో మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం, నూతి వెంకటేశం, కురు యాదయ్య తదితరులున్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని తొండ్లాయి గ్రామంలో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి గెలుపు కోరుతూ బుధవారం ఆ పార్టీ నాయకులు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో కాంగ్రెస్ వస్తేనే దేశంలో ప్రజలు సురక్షితంగా ఉంటారని ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు బింగి మహేష్ యాదవ్ చింత శరత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిడుగుపాటుతో గేదెలు మృతి

నవతెలంగాన-చిట్యాలటౌన్

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షంతో పాటు ,పిడుగు పాటుకు గురై మైల లింగయ్య రైతుకు చెందిన మూడు పాడి గేదెలు మృతి చెంది లక్ష రూపాయలు ఆర్థికంగా నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం వెంటనే ప్రకృతి వైపరీత్యాల పరిహారం కింద నష్టపరిహారం చెల్లించి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శంకరయ్య ప్రభుత్వాన్ని కోరారు.

వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

నవతెలంగాణ-నకిరేకల్

వాసవి క్లబ్ వనిత ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బ్రహ్మదేవర పద్మ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో బుధవారం అమావాస్య అన్న ప్రసాద వితరణ 250 మందికి చేశారు. ఈ కార్యక్రమంలో స్పాన్సర్ కందగట్ల భవాని, కందగట్ల సంతోష్, కందగట్ల సందీప్, రీజియన్ ఛైర్మన్ దేవర్శెట్టి సత్యనారాయణ, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు వాడకట్టు రాధిక, సెక్రటరీ కందగట్ల భవాని పాల్గొన్నారు.

చండూర్‌లో పోలీసుల కవాతు

నవతెలంగాణ-చండూరు

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు మేమున్నామని భరోసా ఇచ్చేందుకు బుధవారం మండలకేంద్రంలో పోలీసులు కవాత్ నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినిగించుకోవచ్చని ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరించే వారిపై తగిన చర్యలు తీసుకోవడం తప్పదని సందేశం ఇచ్చేందుకు కవాతు నిర్వహిస్తున్నట్లు చండూరు సీఐ వెంకటయ్య ,ఎస్సై ఉప్పు సురేష్ తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కొండాపురం, పుల్లెంలలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పోస్టల్ బ్యాలెన్స్ సభ్యులను చేసుకోవాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణ కాంత్ నాయక్ కోరారు పట్టణంలోని కెఎన్ఎం డిగ్రీ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ను బుధవారం వినియోగించుకుని మాట్లాడారు.

మోడీ ఓడిపోతేనే దేశానికి రక్షణ

జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మాడుగులపల్లి



మూడవసారి మోడీ గెలిస్తే దేశాన్ని అమ్మేస్తారని, మోడీ ఒడిపోతేనే దేశానికి రక్ష ఉంటుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం దేశంలో ఉన్న ప్రభుత్వ ఆస్తులను సంపదను దోచుకున్నారని బడా బాబులకు దోచి పెడుతున్నాడని ఆరోపించారు. ప్రజా సంక్షేమాన్ని మరిచి మత విద్వేషాలు సృష్టించి రాజకీయంగా లబ్ది పొందాలని మోడీ చూస్తున్నాడని ఆరోపించారు. మూడోసారి మోడీ గెలిస్తే దేశాన్ని అమ్మేస్తాడని దేశ పరిరక్షణ కోసం బిజెపి మోడీని ఓడించాలని పిలుపునిచ్చారు.దేశవ్యాప్తంగా బిజెపికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని మూడు విడుతల పోలింగ్లో బిజెపికి సీటు తగ్గుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారని చెప్పారు.బిజెపి ఓడిపోతుందని సర్వేలు చెబుతున్నాయని తెలిపారు. ఇండియా కూటమికి ప్రజల ఆదరణ పెరుగుతుందని,ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి పార్లమెంటుకు పంపాలన్నారు.కమ్యూనిస్టు కార్యకర్తలు గడపగడపకు వెళ్లి ఇండియా కూటమి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు.బిజెపి మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చే అవకాశం ఉందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి దేశంలోనే అత్యధిక మెజార్టీ తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రోండి శ్రీనివాస్,పుల్లెంల శ్రీకర్,పాదురి గోవర్ధన, బొంగరాల శ్రీనివాస్,చారి, మాడుగుల యాదయ్య, సీతారాం రెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అబద్ధపు మాటలు చెప్పిన కాంగ్రెస్‌ను ఓడించాలి

నవతెలంగాణ-చండూరు

అసెంబ్లీ ఎన్నికల్లో అసత్యపు మాటలు చెప్పి, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి పిలుపునిచ్చారు.బుధవారం మండలంలోని తాస్కాని గూడెం, ఇడికుడ గ్రామాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామమల్లేశ్‌ను గెలిపించాలనికోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోసపూరిత మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసగించిందని అందుకే ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. ప్రజల నుంచి విశేషమైన స్పందన కనిపించిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాటల వెంకన్న, చండూరు మున్సిపల్ చైర్మెన్ తోకల చంద్రకళ వెంకన్న,ఉపాధ్యక్షులు కురిపాటి సుదర్శన్, మండల అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, కట్ట అంజయ్య, పన్నాల శ్యామ్, గోనహరినాథరావు, ఆవుల వెంకన్న, వర్కాల సత్తయ్య, వంగూరి కార్తీక్, వెంకటేష్, ఇడికూడా సర్పంచ్ నల్ల లింగయ్య, జెట్టి వెంకన్న, ఇడం కైలాసం, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున



నవతెలంగాణ-మర్రిగూడ

ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలలో సీపీఐ(ఎం) అభ్యర్థి మహమ్మద్ జహంగీర్‌ను గెలిపించాలని, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. బుధవారం మండలంలోని కొండూరు, వట్టిపల్లి, బట్లపల్లి, మర్రిగూడ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అధికారం కోసం పార్టీలు మారే నాయకులను ప్రజలు తిరస్కరించాలని కోరారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున జన్మదిన వేడుకలను ఉపాధి హామీ కులీల మధ్యన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు, మండల నాయకులు కొట్టం యాదయ్య, ఉపనూతాల వెంకటయ్య, వసంత, బిక్షపమ్మ, వెంకటయ్య నరసింహ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తున్న మోడీని ఓడించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న మోడీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని, పోరాటల అడ్డా భువనగిరి కోటపై ఎర్ర జెండా ఎగురవేయాలంటే సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని సానబండలో జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న ఈ సమయంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతు న్నాయన్నారు. పూటకో పార్టీలు మార్చే నాయకులను ఓడించాలని, మునుగోడు నియోజకవర్గవెనుకబాటుకు కారణం గత పాలకులే కారణమని తెలిపారు. మూసీ నది ప్రక్షాళన చేయాలని పాదయాత్రలు, సాగు, తాగునీరు కోసం పోరాటాలు నిర్వహించడంలో కమ్యూనిస్టులు కీలకపాత్ర పోషి ంచారని వివరించారు.మునుగోడు నియోజకవర్గం లో ఇండ్ల స్థలాల కోసం, కార్మికుల కోసం, గీత కార్మికుల సమస్యల కోసం, పేద ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడింది కమ్యూనిస్టు లేనని తెలిపారు..దేశంలో భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా మార్చి, ఆ స్థానంలో మనుధర్మాన్ని తీసుకోచ్చి ఫ్యూడల్ పద్ధతులు ప్రవేశ పెట్టడం కోసం బీజేపీ కృషి చేస్తుందని, దీని ద్వారా కుల, మత, ప్రాంతవిద్వేషాలు సృష్టిస్తు ందన్నారు. ఆర్ఎస్ఎస్ ఆలోచనలకు అడ్డుగా ఉన్న భారత రాజ్యాంగాన్ని మార్చడమే ధ్యేయంగా బీజేపీ పనిచేస్తుందన్నారు. నాడు వ్యాపారస్తులు వేరు, రాజకీయ నాయకులు వేరుగా ఉండేవారని తెలిపారు.కానీ నేడు వ్యాపారులే రాజకీయ నాయకులుగా మారారన్నారు. నేటి ఎన్నికల్లో వేల కోట్ల రూపాయలు ఉన్న అధిపతులు పోటీ చేస్తున్నారని వారు ఇంకా ఎక్కువ సంపాదించడానికి ప్రయత్నాలు చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మిర్యాల భరత్ , సహాయ కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు, మండల కమిటీ సభ్యులు వేముల లింగస్వామి, యాసరాని శ్రీను, యాట యాదయ్య , యసరాని వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరు



- ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్ అన్నారు. నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం మిర్యాలగూడ మండలం కొత్త సామ్యా తండా, శ్రీనివాస్ నగర్, ఐలాపురం గ్రామాల్లో బుధవారం ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్కైలబ్ నాయక్, గాయం ఉపేందర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. అలాగే యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ ఆధ్వర్యంలో పట్టణంలో నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపు కోరుతూ చిరు వ్యాపారులను కలిసి ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుక్కల సురేష్, దామరచర్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ నాయక్, పట్టణ యువజన కాంగ్రెస్ పోలిశెట్టి అజయ్, ఎన్ఎస్‌యుఐ నాయకులు ఇరుగు సతీష్,యువజన కాంగ్రెస్ నాయకులు విజయ్ యాదవ్ సురేష్ నాయక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

హాలియా: ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవుతా సైదులు పిలుపునిచ్చారు. హాలియా మున్సిపాలిటీ పరిధిలో రఘువీర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ 11 12 వార్డులలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు బుద్ధి చెప్పి ఇండియా కూటమి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సిపిఎం నాయకులు చింతల చంద్రారెడ్డి కత్తి శ్రీనివాస్ రెడ్డి ఎస్కే బషీర్ శ్రీహరి చెరుపల్లి ముత్యాలు వెంకటేశ్వర్లు మాలకొండయ్య కారంపూడి ధనమ్మ పొదల వెంకన్న రమేష్ పాల్గొన్నారు.

విద్యా, ఉద్యోగాల కోసమే ఎమ్మెల్సీగా బరిలో

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



రాష్ట్రంలో ఉచిత, నాణ్యమైన విద్యను అందరికీ అందించడంతోపాటు విద్య తర్వాత ఉద్యోగాల కల్పన విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్‌తో తాను నల్లగొండ, వరంగల్ ఖమ్మం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీగా స్వతంత్రంగా బరిలో నిలుస్తున్నట్లు అశోక అకాడమీ డైరెక్టర్, సీనియర్ జర్నలిస్టు పాలకూరి అశోక్‌కుమార్ తెలిపారు. ఆయన బుధవారం నల్లగొండలో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తే గద్దె దించాం.నేడు ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే చేస్తుందన్నారు. రెండు లక్షల ఉద్యోగాలను ప్రకటించినా నేటికీ జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించలేదని తెలిపారు. వెంటనే జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి ఉద్యోగాలను భర్తీ చేయకపోతే త్వరలో 30 లక్షల మంది నిరుద్యోగులతో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.నామినేషన్‌కు ముందు క్లాక్‌టవర్ నుండి జిల్లా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

బీజేపీ పదేండ్లుగా ప్రజలను మోసం చేసింది

నవతెలంగాణ-దేవరకొండ

బీజేపీ ప్రభుత్వం పదేండ్లుగా దేశంలోని ప్రజలను మోసం చేసిందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం చందంపేట మండలం మండల పరిధిలోని చందంపేట, ముదుదండ్ల, పోల్య నాయక్ తండా లో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోరుతూ ఊరూరా ప్రచారం నిర్వహిస్తూ ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జాలె నర్సింహా రెడ్డి,ఎంపీపీ నూన్సవత్ పార్వతి చందు నాయక్, జడ్పిటిసి బుజ్జి లచ్చిరాం నాయక్, బధ్య నాయక్, ముత్యాల సర్వయ్య, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో అలసత్వం వహించొద్దు :ఆర్డీవో

నవతెలంగాణ-మిర్యాలగూడ

పార్లమెంట్ ఎన్నికల్లో అధికారులు, సిబ్బంది తమ విధుల్లో అలసత్వం వహించవద్దని ఆర్డీవో, ఆర్వో శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం స్థానిక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీవో, ఏపీవోలకు ఏర్పాటు చేసిన మూడవ విడత శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఈవో బాలాజీనాయక్, తహసీల్దార్లు హరిబాబు, శ్రీనివాస్‌శర్మ, జవహర్‌లాల్, సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఊటీ టీహౌస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల కేంద్రంలో బుధవారం నూతన ఊటీ టీహౌస్‌ను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి. ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఊటీ టీ హౌస్ నిర్వాకులు ఎలిజాల రమేష్, టిపిసిసి జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, స్కైలాబ్ నాయక్, జెడ్పిటిసి పుల్లెంల సైదులు, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించండి

నకిరేకల్ :ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. బుధవారం పన్నాల గూడెం క్యాంపు కార్యాలయంలో చిట్యాల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి వేముల వీరేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.చామల గెలుపు కోసం పట్టణంలోని 5,6వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని పాత కాటమయ్య బజారులో చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైదరవీందర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండ శంకర్‌గౌడ్, ఎండి అంజన్ షరీఫ్, ఎస్కే షబానా, వెంకటలక్ష్మి, నర్సింగ్ సుగుణమ్మ, నాగమణి యాసారపు నాగరాజు, యాసారపు లక్ష్మి, కొండ యాదమ్మ, ఏముల వెంకులు, బోళ్ల కేశవులు, అలుముల శ్రీకాంత్, నేరెళ్ల శంకర్,కొమ్ము పుష్పలత, ఐటిపాముల కల్యాణి పాల్గొన్నారు.

క్యామ మల్లేశ్‌నుగెలిపించాలని ప్రచారం

చిట్యాలటౌన్:చిట్యాల మున్సిపాలిటీలోని 12వ వార్డులో బుధవారం బీఆర్ఎస భువనగిరిఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ మార్కెట్ చైర్మెన్ జడల ఆదిమల్లయ్య, సింగల్ విండో వైస్‌చైర్మెన్ మెండే సైదులు,పోలేపల్లి సత్యనారాయణ,కునూరు శంకర్,జిట్ట కృష్ణ,ఆగు అశోక్,ఆవుల ఆనంద్, అంజి,జిట్ట శేఖర్, నగేష్,సైదులు పాల్గొన్నారు.

చండూరు : బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెరుపల్లి భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య చిలుకూరి అంజయ్య పద్మశాలి యువజన సంఘం నాయకులు పున్న కిషోర్ కర్నాటి అబ్బయ్య జగన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మరో షాక్

నవతెలంగాణ-పెద్దవూర

బీఆర్ఎస్, పార్టీకీ మరో బిగ్ షాక్ ఎదురైంది. కుంకుడు చెట్టు తండాకు చెందిన భారత జాగృతి రాష్ట్ర నాయకులు, విద్యార్థి ఉద్యమ నాయకులు రమావత్ మల్లికార్జున్ నాయక్ బుధవారం మాజీ ఎంపీపి రమావత్ శంకర నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల పల్లి చంద్ర శేఖర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి మాజీ జెడ్పి వైస్ ఛైర్మెన్ కర్నాటి లింగారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈసందర్భంగా మల్లిఖార్జున్ మాట్లాడారు.జయవీర్ చేస్తున్న పనితీరును సూసి ఆకర్షితుడనై పార్టీలో చేరామన్నారు.



చరిత్ర తిరగరాసేలా మెజార్టీ సాధిస్తాం

నవతెలంగాణ-పెద్దవూర

పార్లమెంట్ ఎన్నికల్లో చరిత్ర తిరగరాసేలా మెజార్టీ సాధిస్తామని, ఇండియా కూటమితోనే దేశరక్షణ సాధ్యమని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. బుధవారం రాత్రి నల్లగొండ జిల్లా పెద్దవూరలో కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డితో కలిసి ఆయన రోడ్డుషోలో మాట్లాడారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి వస్తున్న ప్రజాదరణ చూసి బీజేపీ నాయకులకు ఓటమి భయం పట్టుకుందన్నారు. రఘువీర్‌రెడ్డిని దేశంలో అత్యధిక మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని కోరారు. నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఉనికి కోల్పోయిందని, బీజేపీ అడ్రస్ గల్లంతైందన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఈ రాష్ట్రంలో బీజేపీతో కుమ్మక్కై కేసీఆర్ కూతురైన కల్వకుంట్ల కవిత కోసం ఐదారు స్థానాల్లో డమ్మి అభ్యర్థులను నిలిపి బీజేపీకి సపోర్ట్ చేస్తున్న పరిస్థితి మనందరం చూస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్‌చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి,మాజీ ఎంపీపీ రమావత్ శంకర నాయక్, సీపీఐ(ఎం) నాయకులు కూన్‌రెడ్డి నాగిరెడ్డి, బషీర్, కత్తి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

నవతెలంగాణ-చింతపల్లి



కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం చింతపల్లి మండలంలోని కుర్మేడ్ గేట్‌లో ఏవేంగ్రి హంగర్ అనే ఒక సంస్థలోపనిచేయుచున్న నెల్లూరు జిల్లా వాసి అయిన రాజు, మరియు అతనితో కూడా నలుగురు బిల్డింగ్ పైన కంపెనీ బోర్డులను ఫిటింగ్ చేయుచుండగా బిల్డింగ్ సమీపంలో ఉన్న 11 కెవి కరెంటు తీగలు తగలడంతో రాజు అక్కడికక్కడే మృతి చెందగా, మరో నలుగురికి తీవ్రమైన గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. ఇట్టి విషయంపై సమాచారం లేదని, ఇలాంటి ఫిర్యాదు రాలేదని ఎస్సై బి యాదయ్య తెలిపారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాస చంద్రశేఖర్, పాల్వాయి అనిల్‌రెడ్డి, వెంకటంపేట బాలయ్య, యాసీన్ అలీ, వీరమల్ల లోకేష్, గ్యార యాదయ్య, పానుగోటి శేఖర్, ఎండి అశ్వక్, గొర్రె నరసింహ, ఈద రాములు, చిన్న అంజయ్య, ఎండి షాబుద్దీన్, పెద్ది రాములు పాల్గొన్నారు.

భువనగిరిలో చామల గెలుపు ఖాయం

నవతెలంగాణ-తిరుమలగిరి





రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుఖాయమని కాంగ్రెస్ జిల్లా నాయకులు, తుంగతుర్తి నియోజకవర్గ మీడియా ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య అన్నారు.బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్‌కు అండగా ఉండాలని ఓటర్లను కోరారు. పదేండ్లు అధికారంలో ఉండి బీఆర్ఎస్ అభివృద్ధి చేయలేక, అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్‌పై నిందలు వేస్తుందని మండిపడ్డారు.బీఆర్ఎస్, బీజేపీలను ప్రజలు నమ్మడం లేదన్నారు. ప్రజాస్వామిక విధానాలను అమలుచేసే కాంగ్రెస్‌ను ప్రజలు గెలిపించి స్థిరమైన పాలనకు మద్దతుగా నిలవాలని, మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చామలను గెలిపించాలని కోరారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-తుంగతుర్తి



మండలపరిధిలోని రావులపల్లి తండాకు చెందిన గుగులోతుహాచ్య (వృత్తి వడ్రంగి) ఆరు నెలలుగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ బుధవారం మరణించాడు. ఈ విషయం తెలిసి గ్రామానికి చెందిన నిర్మల్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ గుగులోతు సుమలత రామకృష్ణ దహన సంస్కారాల నిమిత్తం రూ.3వేలను అతని తమ్ముడు గుగులోతు సురేందర్ ద్వారా మృతుడి కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గుగులోతు సుధాకర్,రాము,హేమ, కాలు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..

అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



ఇటీవల కురిసిన అకాలవర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు నాగార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక ఆ సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.అకస్మాత్తుగా వస్తున్న వర్షాల వలన రైతాంగం ముఖ్యంగా పండ్ల తోటల రైతాంగం నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.వడగండ్ల వాన వలన పండ్లతోటలు పూర్తిగా నేలరాలాయని పేర్కొన్నారు.నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ.50 వేల్ల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఐకేపీ సెంటర్లలో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి వివిధ ప్రాంతాలకు తరలించాలని,మార్కెట్‌యార్డులో ఉన్న తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.వారికి బోనస్ ప్రకటిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు ప్రకటించలేదని, వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఐకేపీ సెంటర్లు, వ్యవసాయమార్కెట్లలో లారీల కొరత లేకుండా చూడాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి దండ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొప్పుల రజిత, నాయకులు వేల్పుల వెంకన్న, మందడి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

- ఓటు మన జన్మహక్కు
- ఉద్యోగులు, సిబ్బందితో కలిసి ఓటరు అవగాహనా ర్యాలీ
- ప్రాంభించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట



రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతిఒక్కరూ నిర్భయంగా, ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సారథ్యంలో బుధవారం స్థానిక ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు చేపట్టిన బైక్‌ర్యాలీని ఎస్పీ రాహుల్‌హెగ్డే, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రతినిధులు మూర్తి, శేషు, అంబాసిడర్ దుచ్చర్ల సత్యనారాయణలతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఓటు మన జన్మ హక్కు అని, ముఖ్యంగా ఓటు హక్కు ఉన్న యువత తప్పని సరిగా ఓటుహక్కును వినియోగించు కోవాలని కోరారు.అలాగే ఓటు ఆవశ్యకతపై ఇరుగు, పొరుగు వాళ్లకు అవగాహన కల్పించి ఓటు సద్వినియోగం చేసుకునేలా యువత కృషి చేయాలని సూచించారు. ఓటరు చైతన్యపరిచేందుకు అవగాహనా ర్యాలీలను ఈ నెల 9 తేదీన కోదాడలో, 10న హుజూర్‌నగర్, 11 న తుంగతుర్తి నియోజకవర్గాలలో బైక్‌ర్యాలీలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎస్పీ రాహూల్‌హెగ్డే మాట్లాడుతూ ఓటరుకు, ఎన్నికలకు, ఎన్నికల సామగ్రికి అత్యంత రక్షణ, భద్రత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ వారి ఓటు హక్కుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు జిల్లాకేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల నుండి ప్రారంభమైన ర్యాలీ పాత బస్టాండ్, పీఎస్ఆర్‌సెంటర్, వాణిజ్య భవన్, కొత్త బస్టాండ్ మీదుగా కలెక్టరేట్‌కు చేరుకుంది. ర్యాలీలో ఉత్సహంగా పాల్గొన్న శాఖలలో మొదటి స్థానంలో విద్యాశాఖ రెండో స్థానంలో డీఆర్‌డీఏ,మూడో స్థానం పొందిన మెప్మామున్సిపల్ శాఖలకు ఈ సందర్భంగా మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి అశోక్,జెడ్పీ సీఈఓ అప్పారావు, డీఆర్‌డీఓ పీడీ మధుసూదన్ రాజు, డీఎఫ్ఓ సతీష్‌కుమార్, ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, ట్రైనీ ఎస్పీ రాజేష్‌మీనా,సీపీఓ ఎల్.కిషన్, ఆర్‌డీఓ వేణుమాధవ్, తహసీల్దార్ శ్యామసుందర్‌రెడ్డి, డీఎంహెచ్ఓ కోటాచలం, డీఎస్ఓ మోహన్‌బాబు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ,బీఆర్ఎస్‌లను ఓడించాలని సీపీఐఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు బుధవారం ఇండియాకూటమి అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ పట్టణంలో కాంగ్రెస్,సీపీఐ(ఎం),సీపీఐల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బీజేపీ మూడోమారు అధికారంలోకి వచ్చినట్టయితే రాజ్యాంగాన్ని మార్చాలని ఎదురుచూస్తుందన్నారు.మనం తినే తిండి, కట్టే బట్ట మీద ఆంక్షలు విధించడం ఖాయమన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేండ్ల కాలంలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, ప్రాజెక్టుల పేరుతో దోచుకుతిన్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బూత్ కన్వీనర్ చింతకాయలరాము, బెల్లంకొండ వెంకటనారాయణ, బెల్లంకొండరాజా,శీలంసాంబయ్య,పిట్టల నాగేశ్వరరావు, చింతకాయల సీతయ్య, శీలం వెంకన్న,శీలంవీరయ్య, చింతకాయల శివాజీ, బెల్లంకొండ రాజా,ములకలపల్లి రాజేష్, చింతకాయల నవీన్,శీలం నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంట్‌అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ మండలఅధ్యక్షులు తోమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు.బుధవారం మండలపరిధిలోని గుడిబండ గ్రామంలో ఉపాధికూలీలను కలసి జోరుగా ప్రచారం నిర్వహించి మాట్లాడారు.ఎంత ఓటింగ్‌శాతం పెంచుకుంటే అంత మెజార్టీ పెరుగుతుందని తెలిపారు.కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని,గడపగడపకు తిరగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుక్కడపునాగరాజు, నవరోత్తంరెడ్డి, కుక్కడపు సైదులు, వీరారెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే విధ్వంసమే

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్



దేశంలో బీజేపీ మూడోసారి అధికారంలోకొస్తే విధ్వంసం తప్పదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని వేపలసింగారం గ్రామంలో నిర్వహించిన ఇండియా కూటమి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియా కూటమి కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.కేంద్రంలోని బీజేపీ పదేండ్లుగా కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుండడం సిగ్గుచేటన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చక్ర వీరారెడ్డి, సీపీఐఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, జిల్లా నాయకులు కంబాల శ్రీను, దుగ్గి బ్రహ్మం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, కాంగ్రెస్‌నాయకులు ఎంపీటీసీ ముడం, గోపిరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మెన్ కదిర శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-నేరేడుచర్ల

కాంగ్రెస్‌నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్, కమలానగర్, బట్టానికుంటలో సీపీఐ(ఎం),కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. ఆగస్టు 15 కల్లా రైతు రుణమాఫీ రూ.రెండు లక్షలు చేస్తానని ముఖ్యమంత్రి ప్రకటించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్ ,స్థానిక 8వ వార్డు కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్,పీఏసీఎస్ డైరెక్టర్ తాళ్ల సురేష్‌రెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, కొనతం కృష్ణారెడ్డి,గజ్జల కోటేశ్వరరావు, కొనతంరంగారెడ్డి, మచ్చ శ్రీను, ఎడ్ల సైదులు, ఊట్కూరి నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జహంగీర్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మద్దిరాల



సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు కోరుతూ బుధవారం మండలంలోని జి కొత్తపల్లి లోవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశా జీవి,పేదల పక్షాన నిలబడి పోరాటం చేసే వ్యక్తి జహంగీర్ అన్నారు.జహంగీర్‌ను గెలిపిస్తే పేదల పక్షాన పార్లమెంట్‌లో తన గొంతు వినిపిస్తారన్నారు.ప్రజలు విజ్ఞతతో ఆలోచించి జహంగీర్ గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కల్లెపల్లి భాస్కర్, వల్లోజు రామ్మూర్తి, వెంపటి మల్లయ్య, లంజపల్లి ఎల్లయ్య, ఉబ్బని వీరయ్య, గుడి కందుల బ్రహ్మయ్య, లంజేపల్లి ఎల్లయ్య, బొబ్బిలి మేనయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందూరు వెంకన్న కుటుంబాన్ని లేబర్ అధికారులు ఆదుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

బొప్పారం గ్రామానికి చెందిన తాపీమేస్త్రి ఇందూరి వెంకన్న మంగళవారం రాత్రి తన స్వగ్రామంలో మృతి చెందాడు .ఆయన భౌతిక కాయానికి తెలంగాణ ప్రగతిశీల పవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షులు గంటా నాగయ్య, పీవై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఇందూరు సాగర్ పూలమాలలేసి నివాళులర్పించారు. ఐఎఫ్‌టీయూ జెండాను భౌతికకాయంపై ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కంచనపల్లి సైదులు కప్పారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గడ్డ ఉపేందర్, సిద్దల చంటి, బొజ్జ సతీష్, ముత్యాలు, వెంకన్న, అరుణోదయ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర ఉమేష్, సుధాకర్ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

అమలుకు నోచని ఎన్నికల కోడ్

నవతెలంగాణ-మునగాల



పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలు కావడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తు న్నారు.ఎన్నికల వేళ మునగాల మండలకేంద్రంలో జాతీయ నాయకులకు ముసుగులు వేయడం మరిచారు.స్థానిక రచ్చబండ సెంటర్‌లో దేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ.ఉమ్మడి ఆంధ్రపదేశ్ రాష్ట్ర నాయకులు పొట్టి శ్రీరాములు విగ్రహాలకు ముసుగులు లేకపోవడంతో స్థానికులు చర్చించుకుంటున్నారు. అధికారులు ఎన్నికల నియమావళి పట్టించుకోవడం లేదనే విమర్శలు వినవస్తున్నాయి.ఇంకా మండలంలోని వివిధ గ్రామాల్లో కూడా ఎన్నికల కోడ్ ఆశించిన మేరకు అమలు కావడం లేదని మండల ప్రజలు తెలుపుతున్నారు. గ్రామగ్రామాన బెల్టు షాపులు యథేచ్ఛగా దుస్తున్నాయని పలు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.బెల్టు షాపుల నిర్వాహకుల పట్ల పోలీసులు ఆబ్కారీ శాఖ వారు ఉదాసీనంగా వ్యవ రిస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.ఎన్నికల కోడ్‌ను కచ్చితంగా అమలు చేయాలని మండల ప్రజలు కో రుతున్నారు.

కోదాడలో బీఆర్ఎస్‌కు షాక్

నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నుండి చేరికలు మొదలుకావడంతో బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలిన పనైంది.పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు,మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు వంటెపాక జానకి యేసయ్యలు ఆ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.అలాగే 28వ వార్డు కౌన్సిలర్ వంటిపులి రమా శ్రీనివాస్ సైతం పార్టీలో చేరారు. అదేవిధంగా అనంతగిరి మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామాలలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.



అమీనాబాద్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు పోయిల జాంబయ్య చిత్తలూరు వీరబాబు, వెంకట రామనరసయ్య,గరిడేపల్లి భార్గవి, మురళీతో పాటు 20 కుటుంబాలు పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యేర్నేని వెంకటరత్నంబాబు, వంటిపులి వెంకటేష్, అనంతగిరి కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముత్తినేని కోటేశ్వరరావు, సాదే కోటేశ్వరరావు, బోడపూడి సత్యనారాయణ, దేవపంగు కృష్ణ రామినేని శ్రీనివాసరావు, నిరంజన్‌రెడ్డి, కుడుముల లక్ష్మి నారాయణ, వంటెపాక యెషయా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

- మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు

నవతెలంగాణ-కోదాడరూరల్



కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు.కాంగ్రెస్ నల్గొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజా రిటీతో గెలిపించాలని బుధవారం మున్సి పాలిటీ పరిధిలోని 12, 34 వార్డుల్లో కౌన్సిలర్లు గుండపునేని నాగేశ్వరరావు, గంధం యాదగిరి కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వంగవీటి రామారావు, డీసీసీ ఉపాధ్యక్షులు పార సీతయ్య, సీనియర్ నాయకులు మహబూబ్ జానీ, వైస్‌చైర్మెన్ కందుల కోటేశ్వరరావు,కౌన్సిలర్లు గంధంయాదగిరి, గుండపునేని నాగేశ్వరరావు,కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, అంబటికర్ర శ్రీను,చందా నిర్మల, నెమ్మది దేవమని, గుండు అనురాధ, గుండెపంగు రమేష్,కుడుముల లక్ష్మీనారాయణ, కాంపాటి పుల్లయ్య పాల్గొన్నారు.

ఉపాధికూలీలకు సౌకర్యాలు కరువు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



ఉపాధిహామీ కూలీలకు సౌకర్యాలు కరువయ్యాయని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు. మండలపరిధిలోని లింగాల గ్రామంలో ఊరచెరువులో బుధవారం ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని మాట్లాడారు. సుమారు 500 మంది ఉపాధి కూలీలు పనిచేస్తున్నా పనుల వద్ద కనీస సౌకర్యాలైన టెంటు, మంచినీళ్లు, మెడికల్ కిట్టు కూడా ఏర్పాటు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.మేనెల కావడంతో 46 డిగ్రీలు ఉష్ణోగ్రతల్లో వ్యవసాయ కూలీలు పనిచేస్తుంటే, అధికారులు మాత్రం ఆఫీసులకు పరిమితమై కూలీలను ఇబ్బందులు గురిచేస్తున్నారన్నారని తెలిపారు.అధికారులు సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారన్నారు.వడదెబ్బకు గురై కూలీలు తీవ్ర ఇబ్బందులు పాలై హాస్పిటల్లో పొందుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కూలీలు ఇంజ మూరి వెంకన్న, సుజాత, సుకన్య, సైదమ్మ దీప, పద్మ శాంత, విజయ, వెంకన్న శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఫెసిలిటేషన్ కేంద్రాల గడువు రెండు రోజులు పొడిగింపు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఫెసిలిటేషన్ కేంద్రాల గడువు మరో రెండు రోజులు పొడిగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొనే వారికి ఆయా నియజక వర్గాల పరిధిలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఈ నెల 3 నుండి 8 వరకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కేంద్రాలను మరో రెండురోజులు పొడిగించినట్లు తెలిపారు.ఎన్నికల విధులు కేటాయించిన ఉద్యోగులు,సిబ్బంది, పోలీసులు ఇంకా పోస్టల్ బ్యాలెట్ సద్వినియోగం చేసుకోని వారు వెంటనే వినియోగించుకోవాలని తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే తుంగతుర్తి అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా,తెలంగాణ గొంతు పార్లమెంటులో వినిపించాలన్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశంను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ మండల నాయకులు మట్టపల్లి వెంకట్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని విలేకర్లతో మాట్లాడారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి (క్యామ మల్లేష్)ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ నాయకుల విస్తృత ప్రచారం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో, మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుకై కాంగ్రెస్ నాయకులువిస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా పలువురు నాయకులు ఓటర్లతో ఓటు వేయాలని అభ్యర్థిస్తూ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిసోజ్ నరేష్, మున్సిపల్ చైర్మెన్ శాగంటి అనసూయ రాములు, జిల్లా నాయకులు సుంకరి జనార్దన్, దుంపల కృష్ణారెడ్డి, నాయకులు కందుకూరి లక్ష్మయ్య,బత్తుల శ్రీనివాస్, రాపాక సోమేష్, తిరుమణి యాదగిరి, దానియేలు, హీరునాయక్, కిష్టానాయక్, ఎల్సోజు నవీన్, భిక్షం, సురేష్,శారాజ్ పాల్గొన్నారు.

అన్నాదురైనగర్, అంబేద్కర్‌నగర్‌ను అభివృద్ధి చేస్తా

- తెలంగాణ టూరిజం కార్పోరేషన్ చైర్మెన్ రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ టూరిజం కార్పోరేషన్ చైర్మెన్ పటేల్ రమేశ్‌రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక 41 వ వార్డు అన్నాదురైనగర్, 17 వ వార్డు అంబేద్కర్‌నగర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్,బీజేపీలకు ఎంపీ ఎన్నికలలో బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడి ఉద్యోగాలు ఇవ్వలేదని, రాముని పేరుతో ఓట్లు అడగడానికి వస్తున్నారని విమర్శించారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు.రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు.పర్యాటక కార్పొరేషన్ చైర్మెన్‌గా తాను సద్దల చెరువును అభివృద్ధి చేస్తానని తెలిపారు. పేదలకు ఇళ్ల నిర్మాణం, పెన్షన్‌లు , రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్, బీజేపీలకు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. వారికి పటేల్ రమేశ్‌రెడ్డి కాంగ్రెస్‌కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షఫీవుల్లా, వెలుగు వెంకన్న, నాయకులు గట్టు శ్రీనివాస్,జ్యోతి కరుణాకర్, వీరమల్లు, తండుశ్రీనివాస్, బైరబోయినశ్రీనివాస్, వల్దాసుదేవేందర్, కుమ్మరికుంట్ల లింగయ్య జానకిరాములు, సాజిద్, దొంతిరెడ్డి సైదిరెడ్డి, యూట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేత్రదానం

నవతెలంగాణ-కోదాడరూరల్

నేత్రదానం వలన కంటిచూపు కోల్పోయినా కొందరి జీవితాల్లో అయినా వెలుగులు నింపవచ్చని స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు అన్నారు.మంగళవారం రాత్రి పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో పోలిశెట్టి స్వరాజ్యం అనారోగ్యంతో బాధపడుతూ వారి నివాసంలో మృతి చెందారు. వెంటనే విషయం తెలుసుకున్న స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వారి కుటుంబ సభ్యులు నేత్రాలను చూపు లేని వారికి దానం చేయాలని కోరారు.వారి కుటుంబ సభ్యులు అంగీకారం మేరకు ఖమ్మం నేత్ర నిధి వారికి సమాచారం అందించి నేత్రాలను సేకరించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేత్రదానంపై అపోహలు వీడి ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నేత్రదానం ఇన్‌చార్జి పైడిమర్రి సుధాకర్, జాయింట్ సెక్రెటరీ యాదసుధాకర్, రవికుమార్,కుటుంబసభ్యులు పోలిశెట్టి బ్రహ్మం, నవీన్, పురుషోత్తం, శ్రీనివాసరావు, విశ్వనాథం,రమేష్, ప్రకాశం, కుక్కడపు వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

ప్రమాదంలో భారత ప్రజాస్వామ్యం -రాజ్యాంగం పై సెమినార్

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రమాదంలో భారత ప్రజాస్వామ్యం రాజ్యాంగంపై సెమినార్ నిర్వహించనున్నట్లు పౌర ప్రయాసామిక వేదిక సమన్వయకర్తలు కొంచెం చంద్రకాంత్, వీరేష్ తెలిపారు.బుధవారం స్థానిక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. తొమ్మిదవవ తేదీన సాయంత్రం ఐదు గంటలకు పట్టణంలోని ఆర్ఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో సెమినార్‌ను నిర్వహించనున్నామని తెలిపారు.ముఖ్య అతిథులుగా ప్రముఖ రచయిత, రాజకీయ ఆర్థిక విశ్లేషకులు డాక్టర్ వ ర కా ల ప్ర భా క ర్, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జును లు పాల్గొని సెమినార్‌లో ప్రసంగిస్తారని వారు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ప్రస్తుత జాతీయ ఆర్థిక పరిస్థితిని, రాజకీయాలను అర్థం చేసుకుని ముందుకు సాగాల్సి వుందన్నారు. పదేండ్ల మోడీ పాలన భారత ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టిందని ఆర్థిక పరిస్థితిని మరింత కుంగతీసిందన్నారు. ఈ సమావేశంలో బొడ్డు శంకర్, గోపి, సుగర్ వెంకన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఎకరానికి రూ.30వేలిచ్చి ఆదుకోవాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విక్రమ్‌భవన్‌లో జరిగిన విలేకర్లసమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన అకాల వర్షాల వల్ల అనేక మంది రైతులు నష్టపోయారని,దీనికి కారణం ఐకేపీ సెంటర్‌లోని వడ్లను సకాలంలో కాంటాలు వేసి ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం, అధికారుల నిర్లక్ష్యమేనన్నారు.తడిచిన వడ్లను కొనుగోలు చేసి మార్కెట్ రేటును భేషరతుగా ఇవ్వాలనికోరారు.ఈ కార్యక్రమంలో మాస్ లైన్ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా మాజీ కార్యదర్శి రాంజీ, జిల్లా నాయకులు లింగయ్య, సయ్యద్,పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన క్యామ



నవతెలంగాణ-భువనగిరి రూరల్

మండలంలో బీఆర్ఎస్ చేపట్టిన ప్రచార కార్యక్రమంలో భాగంగా బస్వాపూర్ గ్రామంలోని ఐకేపీ సెంటర్ వద్ద అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ బుధవారం పరిశీలించి మాట్లాడారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కంటికి రెప్పలా కెసిఆర్ చూసుకున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

డీసీసీబీ చైర్మెన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రే వెంకటయ్య మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీద రవీందర్ ,పిఎసిఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ మెడబోయిన కాటంరాజు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మిట్ట వెంకటయ్య, పాపట్ల నరహరి, అంకం నరసింహ, శిక శీను పాల్గొన్నారు.

అవసరం లేకున్నా.. ఆపరేషన్లు

- ప్రయివేటు ఆసుపత్రుల నిర్వాకం
- డబ్బు సంపాదనే ధ్యేయం
- వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షణ లోపం



నవతెలంగాణ-భువనగిరి

నాలుగు నెలల క్రితం వరకు ప్రయివేటు ఆసుపత్రుల్లో గర్భిణులకు ఆపరేషన్లు చేయాలంటే వైద్యులు ససేమిరా అనే వారు. కారణం ఆసుపత్రుల్లో అకారణంగా కాన్పుల కోసం ఆపరేషన్లు చేస్తే ఆయా ఆసుపత్రులను సీజ్ చేసిన ఘటనలు ఉమ్మడి జిల్లాలో చోటు చేసుకున్నాయి. అప్పటి వైద్య ఆరోగ్యశాఖ నుండి అంతటి కఠిన నిబంధనలు, నిఘా ఉండేవి. కానీ నేడు అవసరం ఉన్నా లేకున్నా డబ్బు సంపాదనే ద్యేయంగా పెట్టుకున్న ప్రయివేటు వైద్యులు వారి ఇష్టం వచ్చినట్టు ఆపరేషన్లు చేస్తూ డబ్బు దోచుకుంటున్నారు. దీనిపై గత ప్రభుత్వం మాదిరిగా వైద్య ఆరోగ్య శాఖ పర్యవేక్షణ కొరవడటంతో దోపిడీకి అడ్డూ అదుపూ లేకుండా పోయింది.

సిజేరియన్ ఎప్పుడు సూచించబడుతుంది

శిశువు స్థానం గడువు తేదీలో ఊహించిన విధంగా లేకపోవడం, అనగా తల క్రిందికి, తల్లికి లేదా బిడ్డకు గుండె జబ్బులు, ఇన్ఫెక్షన్లు, తల్లికి ప్రమాదకరంగా ఉండే వైద్య సమస్యలు వచ్చినప్పుడు, బహుళ గర్భం లేదా ఒకటి కంటే ఎక్కువ శిశువులు (కవలలు లేదా త్రిపాది). ఉన్నప్పుడు, మావి లేదా బొడ్డు తాడు విచిత్రమైన స్థానం ద్వారా శిశువుకు ప్రమాదం చాలా వేగంగా లేదా నెమ్మదిగా హృదయ స్పందన రేటు వంటి శిశువు బాధ పడుతున్నపుడు ఇలాంటి తప్పనిసరి పరిస్థితులలో రోగి ప్రసవ నొప్పిలో ఉన్నప్పుడు సిజేరియన్‌ను చేయవచ్చు.

10 నుండి 15శాతం ఆపరేషన్లు దాటితే అవి తల్లి పిల్లల మరణాలను తగ్గించడానికి కాదు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ప్రకారం ప్రసూతి వైద్యశాలలో 10 నుండి 15 శాతము ఆపరేషన్లు దాటితే అవి తల్లి పిల్లల మరణాలను తగ్గించడానికి కాదు అని పేర్కొంది. కానీ జిల్లాలో సాధారణ కాన్పులు 15శాతానికి మించి జరగడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా యాదాద్రి జిల్లాలో ఆపరేషన్లు ఎందుకు పెరుగుతున్నాయి? అనే అంశంపై పలు చర్చలు జరుగుతున్నాయి. సుమారుగా ప్రభుత్వ ఆసుపత్రిలో 14.2 శాతం, ప్రైవేటు ఆసుపత్రుల్లో 47.5 శాతం ట్రస్టుల పేరుతో నడిచే ఆసుపత్రులలో 41.3 శాతం ఆపరేషన్లు జరుగుతున్నాయని 2021 లో ప్రభుత్వ నివేదికలు పేర్కొంటున్నాయి. ట్రస్ట్ ల పేరుతో నడిచే ఆసుపత్రిలో అధిక భాగము ప్రైవేట్ సంస్థలే అని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలలపై వైద్య ఆరోగ్యశాఖ అజమాయిషి పూర్తిస్థాయిలో లేకుండా పోయింది. మరికొన్ని ప్రైవేటు సంస్థలు ప్రసవ మహిళల కుటుంబీకుల ఒత్తిడి మేరకు తిథులు, నక్షత్రాలు చూసుకొని ఆపరేషన్లు చేస్తున్నారు. దీనికి మరింత ధనము ఆర్జించవచ్చని వైద్యశాలలు భావించడం దీనికి కారణం. ,దీంతో నెలలు నిండకముందే ఆపరేషన్లు చేయడంతో పిల్లల తక్కువ బరువుతో పుట్టడం , మహిళలు అధికంగా ప్రసవ నొప్పులు పొందుతున్నట్లు వారు అనారోగ్య పాలవుతున్నారని గైనకాలజిస్టు చెప్తున్నారు. గర్భిణులకు ప్రసవ సమయము రాకమునుపే గైనకాలజిస్టులు లేక మత్తు డాక్టర్లు, పిల్లల డాక్టర్లు అందుబాటులో ఉన్నప్పుడు వారి సౌకర్యాల మేరకు ఆపరేషన్లను అవసరం లేకున్నా ముం దస్తుగా చేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో తొలి కాన్పులు అధికంగా సిజేరియన్ చేస్తున్నారు. సి సెక్షన్ ఆడిట్ ఫామ్ నింపడం లేదు, రెండవ, మూడవ కే షీట్లను వైద్యశాలలో భద్రపరచడం లేదు. వైద్యులు చొరవ చూపకపోవడం ఆర్థిక అంశాలను దష్టిలో పెట్టుకోవడం, వ్యాపార దకృథంతో వైద్యశాల నడపడం దీనికి కారణం.

ప్రభుత్వ ఆదేశాలను పాటించాలి : వై పాపారావు (జిల్లా వైద్యశాఖ అధికారి)

జిల్లాలో కొన్ని ప్రైవేటు ఆసుపత్రులలో అత్యధికంగా ఆపరేషన్లు జరుగుతున్నట్లు తన దష్టికి వచ్చింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్యులు చొరవచూపి, అవసరం అయితే తప్ప పిల్లల తల్లుల రక్షణ కోసం మాత్రమే ఆపరేషన్లు చేయాలి. తొలి కాన్పుల విషయంలో గైనకాలజిస్టు కొంత సమయం చొరవ చూపెట్టి సాధారణ ప్రసవం అయ్యేందుకు కృషి చేయాలి. గర్భిణులు ప్రసవ వేదన పడుతున్నప్పుడు చిన్నచిన్న కారణాలతో ఆపరేషన్లు చేయడం సరైనది కాదు. కొన్ని ప్రైవేటు ఆసుపత్రులలో నూటికి నూరు శాతం ఆపరేషన్లు చేస్తున్నట్లు సమాచారం ఉంది. స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి వైద్యశాలలపై ఆకస్మిక తనిఖీలు చేస్తాం. ఆడిట్ నిర్వహిస్తాం. వారికి నోటీసులు ఇచ్చి తదుపరి చర్యలు తీసుకుంటాము. అవసరమైతే ఉన్నతాధికారులకు నివేదికలు పంపి వైద్యశాలను సీజ్ చేస్తాం.




ప్రజల పక్షాన నిలిచేది కమ్యూనిస్టులే

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు టి. సైలాబ్ బాబు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

ప్రజల పక్షాన నిలచేది కమ్యూనిస్టులేనని, ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు టి.సైలాబ్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు కళాకారులు ఎర్రజెండాలు డప్పు చప్పుళ్లతో ప్రదర్శన నిర్వహించారు. ఇంటింటి ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ప్రదర్శన ముగింపు సభ కుమ్మరిబస్తీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మూసి నది ప్రక్షాళన కోసం సీపీఎం అభ్యర్థి పాదయాత్ర చేశాడని చెప్పారు. నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమములో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గుంటోజు శ్రీనివాసాచారి,సీనియర్ నాయకులు సురుకంటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, దోనూరు బుచ్చిరెడ్డి, కీసరి పర్వతరెడ్డి, మెరుగు సత్యనారాయణ, రాపర్తి వెంకటేష్, రజిని కాంత్,చింతల రమేష్, ప్రవీణ్ శీలం, వీరబాబు, చింతకాయల నరసింహ, జెనిగల నర్సిహ్మా, సుర్వీ కృష్ణమూర్తి, పిట్ట రాములు, చంద్ర శేఖర్, ఎస్.లాలయ, ఎస్.కిరణ్, జి. సుదర్శన చారి, శంకరయ్య, అమరెందర్, శ్రీకాంత్, బొడ్డుపల్లి లాలయ్య, చిలువేరు గాలయ్య, ముఖేష్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌ను గెలిపించాలి '




నవతెలంగాణ-భువనగిరి రూరల్

మండలం పరిదిలోని గౌస్‌నగర్ గ్రామంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ గౌస్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు గడసందుల కృష్ణ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిరిక మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ నాయకులు గడసందుల హరీష్, పల్లెర్ల మహేందర్, పీర్ల భాస్కర్, ఈర్ల వెంకటేశం, గడసందుల బిక్షపతి, కొమ్ము శంకరయ్య పాల్గొన్నారు.

మండలంలోని రెడ్డి నాయక్ తండా మరియు మిషన్ తండాలో నిర్వహించిన కాంగ్రెస్ ప్రచారంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మాజీ డీసీసీ జనరల్ సెక్రెటరీ గోధ శ్రీనివాస్ గౌడ్ గోద రాహుల్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ సెల్ మాజీ అధ్యక్షులు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నం శ్రీనివాస్ భూక్య చక్ర ఇస్లావత్ నంద రమావత్ గోపా, భూక్య లింగ భూక్య గురు సింగ్ నాయక్ కొంతం సత్తిరెడ్డి, బొల్లెపల్లి గోదా సాయిల్ గౌడ్ పన్నీర్ యాదగిరి ఎండి ఫకీర్ గోదా వెంకటేశం గోద నాగరాజ్ గాదె జయేందర్ గంగుల సత్తయ్య ననంచెర్ల బిక్షపతి గడ్డం అంజయ్య గోద శ్రవణ్ కుమార్ శానూర్ బాబా గోద సత్యరాజ్ గడ్డమీద స్వామి గౌడ టింగిరీకరి బాలాజీ గోదా శివకుమార్ గోదా శేఖర్ గోదా భరత్ మట్ట సుశాంత్ గోదా మల్లేష్ మల్లారపు హర్షిక్ చింటూ యశ్వంత్ గుమ్మడి అంజనేయులు పాల్గొన్నారు.

మండలంలోని బండసోమరం గ్రామంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వల్లందాస్ ఆదినారాయణ, గ్రామ తాజా మాజీ సర్పంచ్ నానం పద్మకృష్ణ గౌడ్, మండల ఉపాధ్యక్షులు సైరెడ్డి మోహన్ రెడ్డి, మండల కార్యదర్శి సోకం రాజశేఖర్, మాజీ సర్పంచ్ మాధవి ఐలయ్య,ఉప సర్పంచ్ యాట రమేష్,గ్రామశాఖ అధ్యక్షులు మజ్జిగ కుమార్,నాయకులు గుండాల సత్యనారాయణ గౌడ్,గ్రామ నాయకులు, గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిఅర్బన్..

భువనగిరిఅర్బన్: పేదప్రజల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని 23వ వార్డు కౌన్సిలర్ వడిగెల రేణుక ప్రదీప్ అన్నారు. బుధవారం భువనగిరి పట్టణంలోని 23వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిపించాలని కోరుతూ బ్యాలెట్ నమూనాను చూపుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట మహేందర్, గోపే బాబు, రాజు, సుధాకర్ ,మల్లేష్, అనిల్ మహేష్ మోహన్, ఓంకార్, కేశవ్, ప్రభాకర్, సాయి, మహేందర్, నరేందర్ పాల్గొన్నారు. అలాగే పట్టణంలో 33, 34వ వార్డులలో యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోళ్ల దుర్గాభవాని గంగాధర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎండీ. అవేస్ చిస్తి, ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వడిగెల ప్రదీప్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వెలిమినేటి సురేష్, కొల్లూరి రాజు, కనుకుంట్ల కొండల్, సూరుపంగ చందు, ఏడుమేకల మహేష్, బోల్లేపల్లి వినయ్, ఎండీ. అసద్, బన్నీ, వడిచర్ల శరత్, జలీల్ మజిద్ పాల్గొన్నారు.


జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీలలో ఆదే విధంగా పారుపల్లి, రేణిగుంట, బొందుగుల, కుర్రారం, జాల సోమవారం, సింగారంతదితర గ్రామాలలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్ ప్రచారం జోరుగా కొనసాగింది. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు షర్బు తిరుమలేష్, కాకల్ల ఉపేందర్ , బెడితే వీరేశం,రేగు సిద్దులు, ఎర్ర గోకుల జస్వంత్, కూతురు లింగం,దాసు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత స్వర్గపురి వాహనం



నవతెలంగాణ సంస్థాన్ నారాయణపురం

గ్రామ యువకుల సహకారంతో శిరీష ఫౌండేషన్ వారు ఉచిత స్వర్గపురి వాహనం ఏర్పాటు చేశారు. బుధవారం ఈ వాహనాన్ని ప్రారంభించారు. గ్రామపంచాయతీ పరిధిలో మరణించిన వారి అంతమ యాత్ర వాహనం, ఫ్రీజర్ బాక్స్ ఉచిత సమకూర్చనున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకులు చెక్క కిరణ్ కుమార్ తెలిపారు. సేవలో కొరకు శిరీష ఫౌండేషన్ ఆర్గనైజర్ ఫోన్ నెం.8790679515, 9515138860లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిరీష ఫౌండేషన్ ఫౌండర్ చెక్క కిరణ్ కుమార్, సూరపల్లి వెంకటేశం, మైలారం రాములు, నిమ్మల నగేష్, చెక్క నరసింహ, బైకని నరేందర్, మినుగు గోపాల్, జేట్టికృష్ణ, చింతల లింగస్వామి, నూతి సైదులు, ఉప్పరమోని లింగస్వామి, ఇటుకల కార్తీక్, కట్ట వెంకటేష్, చింతల దశరథ, ఏనుగు గణేష్, కిష్టం నవీన్, మల్లేష్, గణేష్, శివ, లింగస్వామి, వంశి, లింగస్వామి పాల్గొన్నారు.


రైతులు ఎవరూ అధైర్య పడవద్దు: బీర్ల



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

అలేరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఆకాల వర్షం వల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడిసిపోవడం చాలా బాధాకరమని రైతులు ఎవరు అధైర్యపడోద్దని రైతుల కు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ ఆలేర్ ఏంఎల్ ఎ బీర్ల ఐలయ్య అన్నారు. నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఆకాల వర్షం వల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడిసిపోవడంతో రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దఇబ్బందులు పడకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశాలు ఇచ్చారు. యాదాద్రి జిల్లా జాయింట్ కలెక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. మిల్లర్లు ఇబ్బందులు పెట్టకుండా చూడాలని,లారీలను కేంద్రాలకు పంపించి వడ్లు కొనుగోలు చేయాలన్నారు. రైతులకు ధైర్యం నింపి ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా అదికారులే చూడాలని అధికారులే చూడలన్నారు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని ఆదేశించారు.

కాంగ్రెస్‌లో చేరిన సింగిల్ విండో వైస్‌చైర్మెన్



నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన సింగల్ విండో వైస్ చైర్మన్ ఏనుగు కొండల్ రెడ్డి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీలోని ప్రతి ఒక్కరు ఐక్యంగా ఉండి పనిచేస్తేనే పార్టీ పటిష్టంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మాదిరెడ్డి ముకుంద రెడ్డి, బుడుమ సురేష్, బుడుమ నరేష్, మాదిరెడ్డి శివారెడ్డి, భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామిరెడ్డి, శ్రీశైలం పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మెన్‌కు జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ-మోటకొండూర్

ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి జన్మదినం సందర్భంగా వంగపల్లి లోని లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్ లో గొంగిడి మహేందర్ రెడ్డి ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబతో పాటు జిల్లా ఉపాధ్యక్షులు యూసుఫ్ పాల్గొన్నారు.


రోడ్డెక్కిన అన్నదాతలు



నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

ధాన్యం కొనుగోలు చేయడం లేదని పెద్దగూడెం గ్రామానికి చెందిన రైతులు బుధవారం జూలూరు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రోడ్డుపై ధర్నాకు దిగారు. ధాన్యం కొనుగోలు చేయడం లేదని వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని రాస్తారోకో నిర్వహించడంతో సుమారు రెండు గంటలసేపు వాహనాలు నిలిచిపోయాయి. స్థానిక పిఎసిఎస్ చైర్మన్ లింగం యాదవ్ మాట్లాడి రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభించే విధంగా చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాట్టీ సుధాకర్ రెడ్డి. మాట్లాడుతూ మార్కెట్లో ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరు సర్పంచ్ మాజీ సర్పంచ్ యాకరి రేణుకా నర్సింగరావు ఎంపిటిసి బస్సు శంకరమ్మ కిష్టయ్య మార్కెట్ నాయకులు పాట్టీ బుచ్చిరెడ్డి బిక్షపతి ఉన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న పంటల పరిశీలన



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలో మంగళవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయధికారి దీప్తి, ఉద్యానవన శాఖ క్లస్టర్ అధికారి సైదులు, ఏఈఓ, రైతులతో కలిసి పరిశీలించారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఆలేరు మండలంలోని కొలనుపాక, రాఘవపురం, శారాజుపేట, టంగుటూరు గ్రామాలలో 81 ఎకరాల్లో మామిడి తోట, 2 ఎకరాల్లో నిమ్మ తోట 23 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లింది. నివేదికను వ్యవసాయశాఖ ఉన్నతాధికారులకు పంపి రైతులకు తగువిధంగా నష్ట పరిహారం అందేలా చూస్తామని తెలియజేశారు. ఈ సందర్శనలో ఏఈఓ శివకుమార్, రైతులు సంపత్, శంకర్, సందీప్, సత్తయ్య శ్రీను, బాలరాజు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి సాయం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు పట్టణంలోని 12వ వార్డులో అనారోగ్యంతో బాధపడుతు ఇటీవల మరణించిన మరిపెల్లి నరసమ్మ కుటుంబ సభ్యులను మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య బుధవారం పరామర్శించి వస్పరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్, మాజీ వార్డు నెంబర్ జింకల రామకృష్ణ, 12వ వార్డు అధ్యక్షులు ఆలేటి బాలకిషన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శివమల్లు, అజయ్ కుమార్, భరత్, భాస్కర్, గోరిమియా, యాకన్న, రాజకుమార్ పాల్గొన్నారు.

సిరినేని స్వప్నకు డాక్టరేట్ ప్రదానం

నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న బాశెట్టి విష్ణు సహధర్మచారిణి సిరినేని స్వప్న కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ రేట్ ప్రదానం చేసింది. బుధవారం భాషెట్టి విష్ణు వివరాలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి మరియు ఇతర ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ ఒకవైపు సిద్దిపేట ప్రభుత్వ మహిళ డిగ్రీ కాలేజీలో వృక్ష శాస్త్ర లెక్చరర్ గా విధులు నిర్వహిస్తూనే పార్ట్ టైం గా పిహెచ్డిని పూర్తి చేసి చదువాలనే కోరిక బలంగా ఉంటే అటు ఉద్యోగంతో పాటు ఇటు కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూనే చదువుకోవచ్చని నిరూపించినందుకు డా. స్వప్నను అందుకు సహకరించిన విష్ణు ను అభినందించారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బీజేపీని ఓడించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డిజి నర్సింగరావు



నవతెలంగాణ-భువనగిరి అర్బన్

భువనగిరి పట్టణ కేంద్రంలో బుధవారం ఖాజీ మహల్, జంఖానా గూడ, జలీల్ పురలో సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో సాధారణ ప్రజలు, కూలీలు, మధ్య తరగతి ఉద్యోగాలు, మహిళలు ధరల పెరుగుదలతో కష్టపడుతూ బ్రతుకును నెట్టుకురావాడంలో ఆందోళన చెందుతున్నారని వ్యక్తపరిచారు. బీజేపీ హిందూ దేశంగా మార్చాలానే ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తుందని తెలియజేశారు. బీజేపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని వారన్నారు. దేశంలో బిజెపిని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, సీఐటీయూ రాష్ట్ర నాయకులు కాసు మాధవి, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వనం రాజు, బందెల ఎల్లయ్య, చింతల శివ,ఎండీ. సలీమ్ ,అంజయ్య, కల్లూరి నాగమణి, బోడ భాగ్య,మారన్న, మల్లేష్, అజయ్ బాబు, రెడ్డి మల్లేష్, లక్ష్మయ్య, నర్సమ్మ, అజయ్, రఘు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య



నవతెలంగాణ-వలిగొండ రూరల్

అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు లు డిమాండ్ చేశారు. బుధవారం రోజున సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వెల్వర్తి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం స్థానిక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. నిన్న కురిసిన అకాల వర్షం వల్ల తడిసిన ధాన్యంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వం మిల్లర్ల మధ్య రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వచ్చిందని ప్రభుత్వం మిల్లర్లకు గోదాములను కేటాయించడం లేదని పేరుతో మిల్లర్లు ధాన్యాన్ని ప్రభుత్వం నుండి కొనుగోలు చేయకపోవడం వల్ల ఈ పరిస్థితులు ఏర్పడ్డాయని ప్రభుత్వం వెంటనే మిల్లర్లతో చర్చించి ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని, లారీల కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కమిటీ సభ్యులు కల్యారి ముత్యాలు, శాఖ కార్యదర్శి కల్యారి వాసు, నాయకులు వేముల జ్యోతిబసు, లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు

చేతివృత్తులను ధ్వంసం చేస్తున్న బీజేపీని ఓడించాలి



- చేతివృత్తిదారుల సమన్వయకమిటీ రాష్ట్ర నాయకులు పైళ్ల ఆశయ్య

నవతెలంగాణ-చౌటుప్పల్

చేతివృత్తులను ధ్వంసంచేస్తూ రిజర్వేషన్ ఎత్తివేసే కుట్ర చేస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని, కార్మికులు, కష్టజీవులు బలపర్చిన సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని చేతివృత్తిదారుల సమన్వయకమిటీ రాష్ట్ర నాయకులు పైళ్ల ఆశయ్య పిలుపునిచ్చారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో పార్లమెంట్ ఎన్నికలు-వృత్తిదారుల కర్తవ్యం అనే అంశంపై సదస్సు కల్లుగీత కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు రాగీరు కిష్టయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, రైల్వే, ఇన్సూరెన్స్ సంస్థలలో 27శాతం ఓబీసీ రిజర్వేషన్లను రద్దుచేసి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టిందని విమర్శించారు. దేశంలో కోట్లాది మంది వృత్తిదారులు నేటికీ వృత్తులమీద ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. చేనేతను జీఎస్టీ పరిధిలోకి తీసుకువచ్చి నేత కార్మికులపై పన్ను భారం మోపిందని విమర్శించారు. నిరంతరం పేదల పక్షాన పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని వృత్తిదారులకు పిలుపునిచ్చారు. చేనేత కార్మికసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి గంజి మురళి మాట్లాడుతూ నేత కార్మికులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవడానికి పథకాలు ఏర్పాటుచేయలేదని విమర్శించారు. హైండ్లూమ్, పవర్‌లూమ్‌లను ఎత్తివేసిందన్నారు. కల్లుగీత కార్మికసంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండె వెంకన్న మాట్లాడారు. గీత కార్మికుల గురించి ఏనాడైనా బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ మాట్లాడిన చరిత్ర లేదన్నారు. కులం పేరుతో ఓట్లు అడగడం సిగ్గుచేటని విమర్శించారు. గొర్రెల కాపర్ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహా మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో గొర్ల కాపర్ల గురించి ఏ ఒక్క పథకం పెట్టిన చరిత్ర లేదన్నారు. గొర్రెల కాపర్లను ఆదుకోవడంలో కేంద్రం ఘోరంగా విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వమైనా రెండో విడత గొర్రెలు పంపిణీచేయడానికి ఒక ప్రణాళిక రూపొందించాలని డిమాండ్‌చేశారు. ఈ ఎన్నికల్లో మతోన్మాద విధానాలు అవలంభిస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజకసంఘం జిల్లా అధ్యక్షులు బాతరాజు దశరథ, చేనేత కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహా, గౌరవ అధ్యక్షులు గోశిక స్వామి, కల్లుగీత కార్మికసంఘం పట్టణ, మండల అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్య, అంతటి అశోక్, మద్దెల రాజయ్య, గొర్రెల కాపర్ల సంఘం మండల అధ్యక్షులు కొండె శ్రీశైలం, గరిసె నర్సింహా పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ని గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా



నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఉపాధి హామీ చట్ట రక్షణకై పోరాడే సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అనంతరం గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి హామీ పని ప్రదేశంలో ప్రచారం నిర్వహించారు. నిరంతరం కూలీల కోసం రైతుల కోసం పేదల కోసం ఈ ప్రాంతం తాగు తాగునీరు విద్యా వైద్యం అభివృద్ధి కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్ సుత్తి కొడవల నక్షత్రం గుర్తుపైన అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని నర్సింహ ప్రజలను కోరినారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎదునూరి మల్లేశం, పల్లెర్ల అంజయ్య, మండల కమిటీ సభ్యులు కొండాపురం యాదగిరి, గ్రామ కమిటీ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్, నాయకులు ఎండి. జహంగీర్, బొల్లెపల్లి కిషన్, పాండు, నర్సింహ, బొల్లెపల్లి పరమేష్, కళ్లెం లక్ష్మీ నరసయ్య, మైలారం శివ, తోటకూరి మల్లేష్ ,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | మే 09 . 2024 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-చింతపల్లి

మండలంలోని కురుమేడు గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ ముఖ్య నేతలైన కోపరేటివ్ సింగిల్ విండో డైరెక్టర్ అండేకార్ అశోక్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు అండేకర్ వెంకటేష్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు చాంద్ పాషా, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిక్కొండ పెద్దిరాజు, బిఆర్ఎస్ యువజన నాయకులు తేటిపల్లి శేఖర్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధనంగా ఆహ్వానించారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, మాజీ సర్పంచులు గౌని జంగయ్య, కురుమేటి బజారు, మాజీ వాడ్ సభ్యులు బుర్రి యాదయ్య గౌడ్, కృష్ణయ్య గౌడ్, ఉన్నారు.

కొక్కిరేణిలో పోలీసుల కవాతు

నవతెలంగాణ-మునగాల

మండల పరధిలోని కొక్కిరేణి, తిమ్మారెడ్డిగూడెంలో బుధవారం కేంద్ర ఆర్మ్‌డ్ బలగాలతో కవాతు నిర్వహించారు రానున్న పార్లమెంట్ ఎలక్షన్ దృష్టిలో వుంచుకొని జిల్లా పోలీస్ అధికారి ఆదేశానుసారం అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుండా కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ వెంకన్న, 20 మంది కేంద్ర అర్మ్‌డ్ సిబ్బంది మునగాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పోరాడే వారిని ఎన్నికల్లో గెలిపించండి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య

నవతెలంగాణ-నకిరేకల్

ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య కోరారు. బుధవారం నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని 2,3 వార్డులలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడలేని అసమర్థులకు ఓటు వేయొద్దన్నారు. పోరాడే వారికి ఓటు అనే ఆయుధాన్ని ఇస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. గతంలో గెలిచిన ఎంపీలు ఓట్లు వేయించుకొని ముఖం చాటేసారన్నారు. ఏనాడు గ్రామాలకు వచ్చి సమస్యలను అడగలేదన్నారు. వాటి పరిష్కారానికి చొరవ చూప



నకిరేకల్‌లో..



మద్దిరాలలో...

లేదన్నారు. పదేండ్ల మోడీ పాలనలో ధరల పెరుగుదల, నిరుద్యోగంతో పేదరికం తీవ్రంగా పెరిగిపోయిందన్నారు. ప్రభుత్వ ఆస్తులను కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతూ దేశ సంపదను లూటీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల మధ్య మతవిద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బం గడుపుతున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల కొరకు పనిచేసే సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను పార్లమెంటుకు పంపేందుకు ప్రజలంతా కలిసికట్టుగా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు చిన్నబోయిన నాగమణి, బహురోజు ఇందిర, సాకుంట్ల నర్సింహ, పన్నాల శశికళ, వంటెపాక కష్ణ, వంటెపాక జమదగ్ని గురిజా స్వరూప, తడిసిన శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుక జహంగీర్‌ను పార్లమెంట్‌కు పంపాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ

మద్దిరాల: ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించే, ప్రశ్నించే గొంతుక సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను పార్లమెంట్‌కు పంపాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ పిలుపునిచ్చారు. జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ బుధవారం సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల,చౌల్లతండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మాయమాటలు చెప్పి ధన ప్రభావంతో గెలిచిన ప్రతినిధులు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. పేద కుటుంబంలో పుట్టి పేదల సమస్యల పట్ల అవగాహన కలిగిన సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను పార్లమెంట్‌కు పంపితే ప్రజా సమస్యలను పార్లమెంటులో ప్రస్తావిస్తారని తెలిపారు. పార్లమెంట్‌లో పెట్టుబడిదారులకు ధనవంతులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న అనేకమంది ఎంపీలు ఉన్నారని పేర్కొన్నారు. ఎద మధ్యతరగతి ప్రజలపై అనేక భారాలు పడుతున్న వాటి గురించి మాట్లాడే నాథుడే లేడని అన్నారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కొనసాగుతున్నటువంటి మోడీ నియంతత్వ పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం సక్రమంగా అమలు కావాలంటే సీపీఐ(ఎం) బలాన్ని పార్లమెంటులో పెంచాలని పిలుపునిచ్చారు. నీతి నిజాయితీగా ప్రజల పక్షాన నిలబడి పోరాటాల నిర్వహించి జహంగీర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి ,సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు,సీపీఐ(ఎం) మండల, గ్రామ నాయకులు దీకొండ ఉపేందర్,పోలోజు సైదులు,దీకొండరంగయ్య, కన్నె వీరయ్య,గజ్జలిసత్తయ్య,బద్ధం మల్లారెడ్డి, దూదిగామమల్సూరు, గంధసిరి రమేష్, దూదిగామ సోమయ్య, మెరుగు దేవయ్య,రాచమల్ల ఆశాలు,మంగ్తా, మల్లేష్,వెంకన్న,ధనకోటి, రవి,సంతోష,అమ,లింగా,పంతులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)తోనే నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సాధ్యం

- గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ధర్మానాయక్

నవతెలంగాణ-తుంగతుర్తి

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించి,మతోన్మాద బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని గిరిజనసంఘం రాష్ట్ర కార్యదర్శి ధర్మానాయక్ అన్నారు. బుధవారం మండలపరిధిలోని రావులపల్లి వెంపటి గ్రామాలలో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. నియోజకవర్గంలో అవకాశ రాజకీయాలు మతోన్మాద రాజకీయాలు ఒకవైపు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే వామపక్ష భావజాలం ఉన్న సీపీఐ(ఎం) మరోవైపు నిలబడి బరిలోకి దిగామన్నారు. ప్రజలు గ్రహించి సీపీఐ(ఎం)ను ఆదరించి మతోన్మాదులను తరిమికొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, ముత్తయ్య ,యాదగిరి,విష్ణుమూర్తి, దేవరాజ్ పాల్గొన్నారు.



సీపీఐ(ఎం)ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కట్టంగూరు

పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిజాయితీగా నిస్వార్థంతో పోరాడేది కమ్యూనిస్టులేనని ఆ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి, చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండల ంలోని ఈదులూరు గ్రామంలో ఉపాధికూలీలను కలిసి సీపీఐ(ఎం) అభ్యర్థి ని గెలిపించాలని కోరారు. అనంతరం ఇస్మాయిల్‌పల్లి, పిట్టంపల్లి, మీర్‌సాహెబ్‌గౌడ్, కట్టంగూర్ మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూసి నది ప్రక్షాళన కోసం సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ పాదయాత్ర చేశారన్నారు. నాడు యూపీఏ ప్రభుత్వంతో కనీస ఉమ్మడి కార్యక్రమాన్ని రూపొందించి మంత్రి పదవిని కాలదన్ని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం తెచ్చిందన్నారు. నియోజకవర్గ సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న జహంగీర్‌ను గెలిపిస్తే ప్రజా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, మండల కమిటీ సభ్యులు కట్టబక్కయ్య, జాలరమేష్, మురారి మోహన్,గుడగుంట్ల రామకృష్ణ, మాదసైదులు, మాజీ సర్పంచ్ పున్న ఆగయ్య ,మాజీ ఉపసర్పంచ్ జాల ఆంజనేయులు, పెంజర్ల కృష్ణ, ముసుకు రవీందర్,ఎన్నమల్ల ప్రవీణ్, గుండుశ్రీను, చిలుకూరిసైదులు, కర్నాటి రాములు పాల్గొన్నారు.



మునుగోడు నియోజకవర్గంలో లక్ష మెజార్టీ రావాలన్నదే రాజన్న లక్ష్యం

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు నియోజకవర్గంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డికి లక్ష్య మెజార్టీ రావాలన్నదే భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చల్మెడ గ్రామంలోనివేమిరెడ్డి లింగారెడ్డి నగర్, చౌడుచింత లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్లుగా కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి పాలించాయని మండిపడ్డారు . పేద ప్రజల సంక్షేమం సబండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బతరాజు సత్యం, కొంక చంద్రయ్య, కొంక శంకర్, కర్నాటి రామకృష్ణ, ఉప్పరబోయిన నర్సింహ, గుండెబోయిన నర్సింహ, రమేష్‌యాదవ్, వెంకట్‌యాదవ్, నర్సింహాయాదవ్, శివయాదవ్, ప్రభాకర్, పెంటయ్య, నర్సింహ,సీపీఐ నాయకులు లాలు, యాదయ్య ముదిరాజ్, యాదయ్య, దశరథ్ ముదిరాజ్, మల్లికార్జున్‌గౌడ్,లాల్‌గౌడ్ పాల్గొన్నారు.



రూ.10వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కొంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది జీడిమెట్ల సుజాత కుమారుడు సాయి ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలుకు తీవ్రంగా గాయం కావడంతో బుధవారం ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మెన్ వెదిరే మేఘారెడ్డి ,దేవాలయ చైర్మెన్ వెదిరె విజేందర్‌రెడ్డి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అర్ధరాత్రి ఆపద వచ్చిన ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు, మక్కెన అప్పారావు, గ్రామ శాఖ అధ్యక్షులు దాం యాదయ్య, ఉపాధ్యక్షులు వెంకటయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బోయపర్తి లింగయ్య, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ బోయపర్తి ప్రసాద్, మనోజ్, జీడిమెట్ల రామ లింగయ్య, సుక్క శ్రీశైలం,బోయపర్తి సంజీవ, జీడిమెట్ల దశరథ , కొమ్ము సైదులు, జాల నర్సింహ, యాదయ్య, శంకర్, బాలయ్య పాల్గొన్నారు.



రైతుల బలిదానాలతో నల్లచట్టాలు రద్దు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తీగల సాగర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

దేశ రాజధాని ఢిల్లీలో 750 మంది రైతుల ప్రాణాల బలిదానంతో వ్యవసాయ నల్ల చట్టాలు బిజెపి ప్రభుత్వం రద్దు చేసిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తీగల సాగర్ అన్నారు. ఆలేరు పట్టణంలో బుధవారం సీపీఐ(ఎం) ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ఓటు వేసి గెలిపించి, దేశ విచ్ఛిన్నకర శక్తులను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ ఉన్న ఉద్యోగాలను కుదిస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఈశ్వరరావు, కిషోర్ , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగా నర్సింహులు, జిల్లా కమిటీ సభ్యులు ఎం ఏ ఇక్బాల్ ,బబ్బురి పోశెట్టి, మండల కార్యదర్శి దుపటి వెంకటేష్, సీనియర్ నాయకులు మొరిగాడి రమేష్, సుధాగాని సత్య రాజయ్య, ఘనగాని మల్లేష్ , నల్లమాస తులసయ్య, దాసి శంకర్ చేన్న రాజేష్, సంగీ రాజు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించండి

మోటకొండూర్: సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించమని తీగల సాగర్ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల పిలుపునిచ్చారు. భువనగిరి పార్లమెంటు సిపిఎం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కామ్రేడ్ ఎండి జహంగీర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈరోజు సిపిఎం పార్టీ ఆఫీసులో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వర్ గారు రైతు సంఘం రాష్ట్ర నాయకులు కిషోర్ గారు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు గారు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బబ్బూరి పోశెట్టి . బోలగాని జయరాములు. పార్టీ మండల కమిటీ సభ్యులు చిన్నబత్తిని రోమన్, బందుల పోషయ్య మండల నాయకులు వంగపల్లి సాయిలు, సిఐటియు నాయకులు మామిడాల కనకయ్య, మొగిలిపాక నరసింహ, జంగవెల్లి శ్రీనివాస్, చెరుకు అనిల్, బొట్ల హరికుమార్, వంగపల్లి ఉప్పలయ్య, నరసింహ కొల్లూరు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ ప్రక్రియను నిశితంగా గమనించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరి

పోలింగ్ ప్రక్రియను నిశితంగా గమనించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. బుధవారం కలెక్టరేటు సమావేశ మందిరంలో భువనగిరి పార్లమెంటుకు చెందిన 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన మైక్రోఅబ్జర్వర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సజావుగా పోలింగ్ జరిగేందుకు క్షేత్రస్థాయిలో పోలింగ్ ప్రక్రియను నిశితంగా గమనించాలని, జనరల్ అబ్జర్వరుకు సకాలంలో రిపోర్టులు సమర్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు ఉన్నాయా లేదా పరిశీలించాలన్నారు. మాక్ పోల్, ఇవిఎం యంత్రాల సీల్, అభ్యర్థులకు సంబంధించిన పోలింగ్ ఏజెంట్ల వివరాలు, 17 ఏ రిజిష్టర్ల నిర్వహణ, పోలింగ్ పూర్తయ్యేంత వరకు జరిగే ప్రక్రియపై నివేదికలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి ట్రెనర్స్ నర్సింహ్మారెడ్డి, హరినాధరెడ్డి మైక్రో అబ్జర్వర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు.

చామలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-రాజపేట

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపి సీఎం రేవంత్‌రెడ్డికి గిఫ్ట్‌గా అందజేయాలని ప్రభుత్వ విప్పు పాలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజాపేట మండలంలో ఎన్ కె ఫంక్షన్ హాల్లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి , బీర్ల శంకర్, మండలపార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పెంటయ్య గౌడ్, కాలే సుమలత, సిపిఐ నాయకులు చిగుళ్ల లింగం, బొంత సుధాకర్, బాలరాజ్ గౌడ్, రాంజీ నాయక్, బొడ్డుల నగేష్,యువజన నాయకులు ఇంజ నరేష్, బల్ల యాదేశ్ ,ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ రాపోలు లక్ష్మారెడ్డి, భూపతి యాదగిరి, విఠల్ నాయక్, కేదారి గౌడ్ పాల్గొన్నారు.



ఉపాధిహామీ చట్టం రక్షణకు సీపీఐ(ఎం)ని గెలిపించండి

రామన్నపేట: కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా సాధించిన ఉపాది హామి పథకాన్ని రక్షించాలని నిత్య పోరాటాలు చేసే సిపిఐఎం పార్టీ అభ్యర్థిని గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లల పెంటయ్య, సిపిఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం కోరారు. దుబ్బాక గ్రామంలో జహంగీర్ గెలుపు కోరుతూ ఉపాధి కూలీలను ఓట్లు వేయాలనే అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల నాయకులు కందుల హనుమంతు, నీల అయిలయ్య, మేడి గణేష్, గొరిగె సోములు, గుండాల భిక్షం, గట్టు నర్సింహ్మా గుండాల సుందర్, పైళ్ళ పాపయ్య, గట్టు పరమేష్, శ్రీశైలం, అనీల్, నరేష్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సిపిఐఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్, సుత్తి కొడవెం నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ, ఆలేరు పట్టణంలో కొలనుపాక రోడ్డు, సంతోష్ నగర్ కాలనీ తో పాటు పలు కాలనీలలో బుధవారం ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ మొరిగాడి చంద్రశేఖర్, సిఐటియు నాయకులు మొరిగాడి రమేష్ ,గణగాని మల్లేష్, వడ్డేమాను బాలరాజు, మొరిగాడి లక్ష్మణ్ ,ప్రచార కార్యదర్శి ప్రభాకర్, మూడేళ్ల ఉపేందర్, ఎండి అమీర్ పాల్గొన్నారు.

ప్రజలగొంతుక జహంగీర్ ను గెలిపించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి సయ్యద్‌హాషం అలీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రజల గొంతుక, సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి హాషం అలీ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో సీపీఐఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పేద బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసే జహంగీర్‌ను ప్రజలు పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. 30ఏండ్లుగా పేదల పక్షపాతిగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక వ్యక్తి జహంగీర్ అన్నారు. పదేండ్లుగా ప్రభుత్వాలు పేదలను విస్మరించి బడాబాబుల కోసం పెద్ద పీటవేశాయని విమర్శించారు. దేశంలో మతవిద్వేషాలు సృష్టిస్తూ లౌకికతత్వాన్ని విస్మరించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల గొంతుక జహంగీర్ గెలుపుతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, అవాజ్ కమిటీ సభ్యులు మహబూబ్ అలీ, మండల కమిటీ సభ్యులు ఎస్‌కె.నన్నె సాహెబ్, ఖాలిద్ పాషా పాల్గొన్నారు.



కాంగ్రెస్,బీజేపీవి కుమ్మక్కు రాజకీయాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్రంలోనూ, జిల్లాలోనూ కాంగ్రెస్,బీజేపీవి కుమ్మక్కు రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్,హుజూర్‌నగర్ అసెంబ్లీ కోఆర్డినేటర్ ఒంటెద్దు నర్సింహారెడ్డి ఆరోపించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్లసమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఆచరణ సాధ్యంగానీహామీలతో అధికారంలోకి రాక ముందుకు అధికారం వరకు వచ్చిన తదుపరి కూడా ప్రజలను మోసం చేస్తుందన్నారు. కేసీఆర్ ప్రశ్నించడం వల్లనే ఇటీవల రైతుబంధు రూ.2000 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ నేటి కార్యరూపం దాల్చలేదన్నారు. రాష్ట్రంలో 69 లక్షల మంది రైతులు మరో 28 లక్షల మంది కౌలురైతులు మరో 18 లక్షల మంది ఇతర రైతులు ఉన్నారన్నారు. వీరందరికీ రైతు భరోసా ఇస్తానని హామీ ఇచ్చినప్పటికీ అమలు నోచుకోలేదన్నారు. రాష్ట్రంలో సుమారు మూడు కోట్ల 22 లక్షల మంది ఓటర్లు ఉన్నారని వారిలో మహిళా ఓటర్లు ఒక కోటి 11 లక్షల పైగా ఉన్నారని 18 సంవత్సరాల నిండిన మహిళలకు రూ.2500 పెన్షన్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అమలు కాలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ మూడో స్థానంలో ఉండనుందన్నారు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే మనువడు రూ.800కోట్ల స్కాములో ఇరుక్కొని ఉన్నాడన్నారు. జాతీయ కాంగ్రెస్ మేనిఫెస్టోలో తెలంగాణకు సంబంధించి ఒక్క హామీ కూడా ఇవ్వలేదన్నారు తెలంగాణ లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్‌ను ఎవరూ పడగొట్టాల్సిన అవసరం లేదనొ, అంతర్గత కుమ్ములాటలతోనే ఆ పార్టీ నాయకులే ఆ ప్రభుత్వాన్ని పడగొట్టనున్నారనొ దెతొపెరు. పార్లమెంట్ ఎన్నికల్లో 10 మంది బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవనున్నట్లు తెలిపారు. ఈనెల 9న హుజూర్‌నగర్ చింతలపాలెం, మఠంపల్లి,మేళ్లచెర్వు మండలాల్లో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి రోడ్ షో ఉంటుందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ,అభిమానులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి,తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు జక్కుల నాగేశ్వర్‌రావు, న్యాయవాది నగేష్ రాథోడ్, కోలా శ్రీనివాసరావు, రాంబాబు పాల్గొన్నారు.



'రాష్ట్రంలో కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం'

నవతెలంగాణ-పెన్‌పహాడ్

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మహ్మదాపురం, ధర్మాపురం, రంగయ్యగూడెం, భక్తాలాపురం, నూర్జన్ పేట, గాజుల మల్కాపురం, చీదెళ్ల, తంగెళ్లగూడెం గ్రామాలలో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. పోరాడి సాధించిన రాష్ట్రాన్ని కేసీఆర్ అవినీతిమయం చేశారని ఆరోపించారు. జిల్లాలో మంత్రి జగదీశ్‌రెడ్డి అభివృద్ధి పేరుతో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి, కొప్పుల వేనారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు, నాయకులు పిన్నమనేని కోటేశ్వరరావు, ఆర్తి కేశయ్య, కుందూరు వెంకట్‌రెడ్డి, నారాయణ ప్రవీణ్ రెడ్డి, నల్లపు రామ్మూర్తి, సముద్రాల రాంబాబు, శేషులక్ష్మి గోదాల రంగారెడ్డి, ఎడ్ల వెంకటరెడ్డి, గజ్జల సైదిరెడ్డి, మామిడి వెంకన్న, భూక్యా రాథోడ్, శివనాయక్, సైదులు, నాతాల వెంకటరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, చింత వెంకటేశ్వర్లు, తొగరు వెంకటేశ్వర్లు, ముత్తినేని శ్రీనివాస్, భరత్, రాంబాబు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకను పార్లమెంట్‌కు పంపండి

నవతెలంగాణ-తిరుమలగిరి

భువనగిరి పార్లమెంటు ఎన్నికలలో ప్రశ్నించే గొంతులకు పట్టం కట్టాలని, మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాలిపురం, జలాల్ పురం, రాఘవాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు కొమ్ము విజయ్‌కుమార్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కడెం లింగయ్య, వనం సోమయ్య, కొమ్ము నాగార్జున, భిక్షమాచారి, రాములు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రక్తదాతలను ఘనంగా సన్మానించారు. నేరేడుచర్ల పట్టణ పరిసర ప్రాంతాల్లో రక్తం అవసరమయ్యే బాధితులకు, రోగులకు లైఫ్‌షేర్ ఫౌండేషన్ ద్వారా వ్యవస్థాపకుడు పోకబత్తిని రాజేష్ తను 34 సార్లు రక్తదానం చేయడంతో ఆయనతో పాటు పట్టణానికి చెందిన యారవ సురేష్, దేవిరెడ్డి నాగిరెడ్డిలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు ,పూర్వాధ్యక్షుడు కందిబండ శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కర్రీ సూర్యనారాయణరెడ్డి, రాచకొండ శ్రీనివాసరావు, సభ్యులు యూసఫ్, చిత్తలూరి సైదులు, ఉప్పులలక్ష్మారెడ్డి,చిలకరాజు శ్రీను, పాశంలూకాస్, కొత్త లక్ష్మణ్,చామకూరి వీరయ్య, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

క్రీడలకు ప్రాధాన్యత: చామల

నవతెలంగాణ-భువనగిరి

ప్రజా సమస్యలతో పాటు క్రీడలకు తగిన ప్రాధాన్యత కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని చేతి గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని భువనగిరి పార్లమెంటు ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మార్నింగ్ వాకర్స్ ను క్రీడాకారులను కలిసి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ శిరీష్ రెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రెటరీ పోత్నక్ ప్రమోద్ కుమార్, కుంభం కీర్తి రెడ్డి, పిసిసి మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, ఆబిద్ అలీ నాయకులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భారీ వర్షాలు తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఐకెపి కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని అంచనా వేయడానికి ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే కదలాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నరసింహ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ గెలుపును కోరుతూ హన్మాపురం, వడపర్తి, పెంచికల్పహాడ్ గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ ఐకెపి కేంద్రాల్లో, ఉపాధి హామీ కేంద్రాల్లో సందర్శించి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు సభ్యులు పల్లెర్ల అంజయ్య, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, మాజీ ఎంపిటిసి దయ్యాల లక్ష్మి, పాండల మైసయ్య, మోటే ఎల్లయ్య, వడ్డెబోయిన వెంకటేష్ ,కొండాపురం యాదగిరి ,బండి శ్రీను, కళ్లెం లక్ష్మీ నరసయ్య ,దయ్యాల మల్లేశం, పాండాల అంజయ్య లు పాల్గొన్నారు.



భువనగిరిలో..

రామన్నపేట: అకాల వర్షం మూలంగా తడిసిన దాన్యం కొనుగోలు చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరేళ్ళ నరసింహ చారి, రైతు సంఘం మండల అధ్యక్షులు గన్నెబోయిన విజయ భాస్కర్ ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. మండలంలోని వెల్లంకి, ఇస్కిళ్ళ గ్రామాల్లో సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఐకెపి కేంద్రాల్లో తడిసిన ధాన్యం రాశులను పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు మేడబోయిన శ్రీనివాస్, యంపిటిసి ఎర్రోళ్ళ లక్ష్మమ్మ నర్సింహ్మా, మాజి యంపిటిసి బర్ల బాబురావు, అనూగ్రారెడ్డి, వల్లమల్ల రమేష్, ఆవనగంటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికునికి గాయాలు

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని యాదగిరిపల్లి బుధవారం, యాదగిరిపల్లి గౌడ సంఘం అధ్యక్షులు సీస కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం గీతా కార్మికుడు తోట ఆంజనేయులు గౌడ్ ప్రమాదవశాత్తు తాడి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలు అయినాయి. భువనగిరి ఏరియా ఆసుపత్రి కి తీసుకువెళ్లారు. తీవ్ర గాయాలు అవ్వడం తో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తీసుకువెళ్లారు. ఇట్టి గీత కార్మికుడికి ప్రభుత్వం ఆదుకోవాలని యాదగిరిపల్లి గౌడ సంఘం అధ్యక్షులు సీసా కృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | మే 09. 2024 | www.navatelangana.com

అదనపు కోర్టు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

కక్షిదారులకు ఇబ్బందులు కలుగకుండా చౌటుప్పల్‌లో అదనపు కోర్టును ఏర్పాటుచేయాలని చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్ కోరారు. బుధవారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. న్యాయవాదుల సమస్యలపై పలు తీర్మానాలు చేశారు. చౌటుప్పల్‌లో అదనపు కోర్టు ఏర్పాటుచేయాలని తీర్మాణం చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేశ్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ మక్తాల్ నర్సింహా, ట్రెజరర్ పడమటి మహిపాల్‌రెడ్డి, లేడీ రిప్రజెంటేటీవ్ స్వాతి, ఎగ్జిక్యూటీవ్ కమిటీ సభ్యులు జక్కర్తి శేఖర్, న్యాయవాదులు ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటచలపతి, ఎమ్‌డి.ఖయ్యూమ్ పాషా, రాధాకృష్ణ, రవీందర్, పరమేశ్, జంగయ్య, శ్రీశైలం, శ్రీకాంత్, రాఘవేందర్ పాల్గొన్నారు.

ఉపాధికూలీల హక్కులను హరిస్తున్న బీజేపీ

నవతెలంగాణ-బీబీనగర్

గ్రామీణ ఉపాధి హామీ కూలీల హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హరిస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మూడ్ శోబన్ నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని రాఘవాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీల వద్ద ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్లో యూపీఏ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం ద్వారా మాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని వందరోజుల పనిని గ్యారంటీ చేస్తూ సాధించింది అని తెలిపారు. నేడు ఆ చట్టం అమలుకు నోచసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొలతల పేర్లతో ప్రభుత్వం నిర్ణయించిన వేతనం 300 రూపాయలు పడకుండా కూడా చేస్తున్నారని ఆవేదన చేశారు. భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ యొక్క సుత్తె కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు శోభన్ నాయక్, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల నాయకులు బండారు శ్రీరాములు, కిరణ్, సత్యనారాయణ, ఎర్రోళ్ల రంజిత్, మేకుల బాలయ్య జక్కి మల్లేష్ పాల్గొన్నారు.

పాత నేరస్తులు,రౌడీ షీటర్స్ కదలికలపై నిఘా

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి
- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



పార్లమెంట్ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో జిల్లా పోలీసు యంత్రాంగం ముందస్తు భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ చందనాదీప్తి తెలిపారు.బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే పాత నేరస్తులను కట్టడి చేసేందుకు జిల్లా పోలీసు కార్యాచరణ రూపొందించి, నిఘా పెంచి అన్ని కోణాల్లో దృష్టి సారించిందన్నారు.ఇప్పటికే జిల్లావ్యాప్తంగా 693 మంది గత ఎన్నికల కేసుల్లో గొడవల్లో ఉన్న పాత నేరస్థులు,రౌడీషీటర్స్‌ను బైండోవర్ చేసి మళ్ళీ ఇతర నేరాలకు పాల్పడకుండా వారి కదలికలపై నిఘా ఉంచామని తెలిపారు.ఎవరైన బైండోవర్ ఉల్లంఘించి గొడవలకు గాని ఇతర అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుటకు జిల్లాలో 1677 పోలింగ్ కేంద్రాలకుగాను గతంలో జరిగిన ఎన్నికల్లో అల్లర్లు, గొడవల ఆధారంగా 313 సమస్యాత్మకం పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు గుర్తించి,ఈ సమస్యాత్మక గ్రామాలను సిబ్బంది విధిగా పర్యటిస్తూ గ్రామాల పై దృష్టి సారిస్తూ ఎన్నికల రోజు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.కేంద్ర సాయుధబలగాలు, రాష్ట్ర పోలీసు సిబ్బంది సమన్వయంతో సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలను సందర్శిస్తూ ప్రజల్లో భరోసా కలిగించే విధంగా ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తు చైతన్యం కల్పిస్తున్నామని, ఓటర్లు నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు.

ప్రజా సమస్యలపై పోరాడే జహంగీర్‌ను గెలిపించండి



నవతెలంగాణ-చిట్యాలటౌన్

పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశవాద ,మతతత్వ ఊసరవెల్లి, పార్టీలను ఓడించి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థిని గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.బుధవారం చిట్యాల మండలం నేరడ గ్రామంలో సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఇప్పటివరకు అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు అవలంబిస్తున్న విధానాల కారణంగా పేదలు మరింత పేదలుగా మారిపోతూ దేశ సంపదంత కొద్దిమంది సంపన్నుల చేతుల్లో చేరిపోతుందని విమర్శించారు.కులాల పేరుతో, మతాల పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తూ ఎన్నికలు రాగానే డబ్బులను ఎరగా చూపి ఓట్లు వేయించుకొని ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఓట్లు వేసిన ప్రజల్ని గాలికి వదిలేసి పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్న ఈ రాజకీయ పార్టీలకు ఓట్లడిగే అర్హత లేదన్నారు.కార్మికులు, కర్షకులు ప్రజా సమస్యలే ఎజెండాగా ప్రజా పోరాటాల నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై అత్యధికంగా ఓట్లేసి గెలిపించడం ద్వారా పార్లమెంటులో పాలకుల మెడలు వంచి ఈ ప్రాంత అభివృద్ధి కొరకు పోరాడే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, పార్టీ మండల కమిటీ సభ్యులు కల్లూరి కుమారస్వామి, కందగట్ల గణేష్ ,సంకోజు నర్సింహాచారి, కల్లూరి లక్ష్మయ్య పోలోజు ఈశ్వరాచారి, కల్లూరి క్షతయ్య తదితరులు పాల్గొన్నారు.

మతతత్వ బీజేపీని ఓడించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

మతతత్వ బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావుకోరారు.బుధవారం మున్సిపాలిటీపరిధిలోని 11వ వార్డులో ప్రచార నిర్వహించి మాట్లాడారు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందన్నారు.హస్తం గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి ముత్యాలు, వార్డు కౌన్సిలర్ ప్రగతి నాగేశ్వరావు, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, నవీన్, వెంకటేశ్వర్లు ,మధు, తదితరులు పాల్గొన్నారు.



క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చౌటుప్పల్

భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ బుధవారం ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణకేంద్రంలోని 10,11 వార్డుల్లో ముమ్మరంగా కరపత్రాలు పంపిణీచేస్తూ ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓట్లు వేసి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మాజీ ఛైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, గ్రంథాలయ ఛైర్మన్ ఉడుగు మల్లేశంగౌడ్, నాయకులు భీమగోని శ్రీరాములు, ఎమ్‌డి.ఖదీర్, సుర్వి బాలరాజు, రెడ్డమోని మల్లేశ్, మలిగె బాలకృష్ణ, గోశి శ్రీనివాస్, చిక్క బాలకృష్ణ, కొల్లోజు విజయ్, చింతకింది గణేశ్, చిక్క నవీన్, మారయ్య ప్రభాస్, పేరేపల్లి సాయి, పోలోజు భాస్కర్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-రామన్నపేట



సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కందుల హనుమంతు, నాయకులు మామిడి వెంకట్ రెడ్డి, గొరిగె సోములు ఆధ్వర్యం లో బుధవారం మండల కేంద్రంలోని బీసీ కాలనీ జంగాల కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి జహంగీర్ ను పార్లమెంటుకు పంపించాలని ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పావండ్లపల్లి సత్యం, ఆముద ఆంజనేయులు, రాసాల రమేష్, మునుకుంట్ల లెనిన్, కుందూరు ఎంకన్న, తరిగొప్పుల వెంకటరెడ్డి, మహిళా సంఘం నాయకురాలు పాల్వంచ లక్ష్మి, వల్లూరు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

కుందూరు రఘువీర్‌రెడ్డికి కేజీకేఎస్ సంపూర్ణ మద్దతు

- కేజీ కేఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న

నవతెలంగాణ-నల్లగొండటౌన్



పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్నతెలిపారు. బుధవారం నల్లగొండ మండలంలో ముశంపల్లి, వెలుగుపల్లి, అన్నారెడ్డిగూడెం, రసూల్‌పూర్,జీకే అన్నారం గ్రామాల్లో రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండా వెంకన్న మాట్లాడుతూ మోడీ పదేళ్ల కాలంలో బూటకపు వాగ్దానాలు చేసి ప్రజలపై మోయరాన్ని భారాలు మోపిందని తెలిపారు. దళితులు గిరిజనులు ఆదివాసీల పైన ఉక్కు పాదం మోపిందని దళిత మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అత్యాచారాలు జరిపిన వారికి దండలేసే సంస్కృతి కాషాయం ఒక్కలకే చెల్లిందన్నారు.రాష్ట్రంలో సామాజిక అంశాలపై రాజీలేని పోరాటాలు నిర్వహించిందని కళ్ళు గీత కార్మికుల పక్షాన నికరమైన పోరాటాలు నిర్వహించే సామాజిక అంశాలకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతుగా ఉండి మద్దతు తెలిపిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, జిల్లా సహాయ కార్యదర్శి సహాయ కార్యదర్శి రవీందర్ కుమార్, రైతు సంఘం జిల్లా నాయకులు దొండ కృష్ణారెడ్డి, డీవైఎఫ్ఐ నల్గొండ మండల కార్యదర్శి యాదగిరి,మానపాటి ఎల్లయ్య, రాములు, నకిరేకంటి లచ్చయ్య, అప్పల రవి, అనంతుల శంకరయ్య, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయడంలో బీజేపీ పభుత్వం విఫలం



నవతెలంగాణ-మునుగోడు

పార్లమెంట్ ఎన్నికల్లో రైతాంగం బీజేపీని ఓడించేందుకు సిద్ధం కావాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేయం) అఖిల భారత నాయకులు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్జ రామచంద్రం , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లూరి నర్సింహ కోరారు.బుధవారం మండల కేంద్రంలో సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.బీజేపీ పదేండ్ల కాలంలో రైతులు, వ్యవసాయ కూలీలు, దినసరి కూలీలు 4.26 లక్షల మంది. ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు.వీటి నివారణకు కేంద్ర ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోకపోగా వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్లకు కట్టబెట్టేందుకు పూనుకున్నదన్నారు.కరోన కాలంలో తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలు, విద్యుత్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా 13 నెలల పాటు సుదీర్ఘ పోరాటం జరిగిందన్నారు.750 మంది రైతులు ప్రాణాలు బలిదానం చేశారు. ఫలితంగా 2021 డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం. దిగివచ్చి మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకోవడంతోపాటు కనీస మద్దతు ధరల చట్టం చేస్తానని, రుణమాఫీ చేస్తానని, విద్యుత్ సవరణ బిల్లును రైతులతో మాట్లాడకుండా పార్లమెంట్లో పెట్టనని, రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేస్తానని, ఫసల్ భీమా యోజన రైతాంగానికి ఉపయోగపడే విధంగా మారుస్తానని రాతపూర్వకంగా హామీ ఇచ్చిందన్నారు.ఈ కాలంలోనే 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వకపోగా అటవీ సంరక్షణ చట్టానికి తూట్లు పొడిచారన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు సురిగిచలపతి, మండల కార్యదర్శి చాపల శీను, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు దుబ్బ వెంకన్న, సీపీఐ(ఎం) మండల నాయకులు యసరాని శ్రీను, వేముల లింగస్వామి ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి బండారి శంకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమించి భవన నిర్మాణం కోసం ఏర్పాట్లు



- నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇచ్చిన పంచాయతీ కార్యదర్శి

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రభుత్వ భూమి (అసైన్డ్ ల్యాండ్) భూమి అన్యాక్రాంతమవుతుంది.ఇప్పటికే చాలామంది ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు,అట్టి వారికి గతంలో అధికారులు నోటీసులు జారీ చేశారు.దీంతో ఇటీవల మెయిన్‌రోడ్డుకు పక్కన ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని ఓ వ్యక్తి ఎప్పుడో తాను కొన్నట్లు కాగితాలను సృష్టించి గ్రామపంచాయతీ కార్యదర్శుల నుండి ఇంటి నిర్మాణ అనుమతులు తీసుకొని బోరు కూడా వేశాడు. ఆ పక్కనే 40 ఏండ్ల చరిత్ర కలిగిన బావి ఉంది,దాని నుండి ప్రభుత్వాసుపత్రికి నీరు సరఫరా అవుతుంది.కానీ తన ఇంటి నిర్మాణం కోసం బావి పక్కన ఉన్న షెడ్డు కూల్చి నిర్మాణాన్ని కొనసాగిస్తుండడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే పట్టణ కేంద్రంలో దవాఖాన, బావి షెడ్డు ఒక పక్క,మరో పక్క బావి నిర్మాణాంచులను రాత్రికి రాత్రే ధ్వంసం చేసిన సంఘటన బుధవారం వెలుగులోకొచ్చింది.తుంగతుర్తి పట్టణ కేంద్రానికి చెందిన దవాఖాన బావి ఒకప్పుడు కరువు కాటకాల్లో ఎంతోమంది కుటుంబాలకు నీళ్ల ఇచ్చిన చరిత్ర గల బావి.అటువంటి బావి పక్కన ప్రభుత్వ భూమి (అసైన్డ్ ల్యాండ్) ఉంది.ఇట్టి భూమిని తాము గతంలో కొనుగోలు చేశామని చెబుతూ 50 ఏండ్ల తర్వాత నేడు వారు ఇంటి నిర్మాణం చేయదలచి,స్థానిక కార్యదర్శితో చేతులు కలిపి డబ్బులు ఆశ చూపి పర్మిషన్ పొందినట్లు సమాచారం.అట్టి భూమికి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు కూడా లేవు. దీంతో వారు మేము భూమి కొన్నప్పుడు మాకు బాట ఉందని, మాయమాటలు చెప్పి రాత్రికి రాత్రే దవాఖాన బావి షెడ్డును,బావి అంచును జేసీబీ సహాయంతో కూల్చారు.దీంతో కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఈ విషయంపై పోలీసులకు, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ (అసైన్డ్) భూములను కాపాడి,ధ్వంసం చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

పట్టా భూమి కావడంతో అనుమతి ఇచ్చా
పంచాయతీ కార్యదర్శి-భీమారెడ్డి

ఆ స్థలం ప్రభుత్వ భూమి కాదని పట్టా ఉంది.అందుకే ఇంటి నిర్మాణం కోసం అనుమతి ఇచ్చా.అంతేగాని బావి షెడ్డు కూల్చిన సంఘటనలో తన ప్రమేయం లేదు.



అకాల వర్షంతో రైతుల ఆందోళన

- ఇప్పటివరకు కొనుగోలు చేసింది 1,75,000 టన్నులు మాత్రమే
- 38 రోజులుగా మందకొండిగా సాగుతున్న కొనుగోల్లు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏప్రిల్ ఒకటవ తేదీన జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, హమాలీల కొరత, గన్ని బ్యాగుల కొరత, వాహనాల కొరత తో వారం పది రోజులు లేటుగా కొనుగోలు ప్రారంభించారు. కొనుగోలు ప్రారంభించి నెల మీద వారం గడుస్తున్నప్పటికీ, ఇప్పటివరకు కనీసం సగం ధాన్యం కూడా కొనుగోలు చేయలేదు.

జిల్లావ్యాప్తంగా 323 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఇందులో ఐకెపి కొనుగోలు కేంద్రాలు 85, పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలు 225, రైతు ఉత్పత్తి సహకార సంఘాల కొనుగోలు కేంద్రాలు 13 చొప్పున ఏర్పాటు చేశారు. రైస్ మిల్లుల వద్ద హమాలీల కొరతతో ఒక లారీ అన్లోడ్ కావడానికి కనీసం రెండు మూడు రోజులు కావడం, అదే సమయంలో అకాల వర్షాలతో రైతులకు కంటిమీద కునుకు లేకుండా పోతోంది.

ధాన్యం దిగుబడి ఇలా..

యాదాద్రి భువనగిరి జిల్లాలో యాసంగి సీజన్లో 2 లక్షల 93 వేల ఎకరాల విస్తీర్ణంలో వారిని సాగు చేశారు. దిగుబడి ఐదు లక్షల 25వేల మెట్రిక్ టన్నులు వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. ఇందులో ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేయగా, నాలుగు లక్షల వరకు కొనుగోలు చేయాల్సి ఉన్నప్పటికీ కొనుగోలు కేంద్రాల అలసత్వంతో అధికారులు మూడు లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు ఏర్పాటు చేశారు.

ఏప్రిల్ 1వ తేదీన కొనుగోలు కేంద్రాల ప్రారంభం..

ఏప్రిల్ ఒకటవ తేదీన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనప్పటికీ ఇప్పటికీ పలు కొనుగోలు ప్రారంభం కాకపోవడం, హమాలీల కొరత, ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత మిల్లులకు కేటాయించకపోవడంతో ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. 38 రోజుల్లో కేవలం 1,75,000 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు. ఇంకా సగం ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది.

కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు..

లారీల కొరత కారణంగా రైతుల నుంచి లారీకి రూ.1000 నుంచి రూ.2000 వసూలు చేస్తున్న ఆరోపణలు ఉన్నాయి. భువనగిరి మండలం బొల్లపల్లి నందరం ఐకెపి కొనుగోలు కేంద్రాలలో ఇటీవల ఇబ్బందులు తరతర సమస్యలను అధికారులు పరిష్కరించారు. ఆలేరులో కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డీఎస్ చౌహన్ సందర్శించి, ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అయినప్పటికీ కొనుగోలు కేంద్రాలలో పూర్తిస్థాయిలో వసతులు కల్పించడంలో అధికారులు విఫలం చెందుతున్నారు. ఇటీవల మోత్కూరు, గుండాల, మండలంలో వర్షాలు కురువగా, మంగళవారం జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షాలతో ధాన్యం తడిసి ముద్దయింది.

జిల్లా వ్యాప్తంగా వర్షపాతం నమోదు వివరాలు ఇలా..

జిల్లాలోని బొమ్మలరామారంలో 76.3 ఎంఎం, భువనగిరిలో 71.8, చౌటుప్పల్ 47.5, బీబీనగర్ 36.5, వలిగొండ 35.8, పోచంపల్లి 35.3, రామన్నపేట 33, నారాయణపురం 28.5, మోట కొండూరు 26.5, ఆలేరు 25.8, తుర్కపల్లి 25.3, గుండాల 21.5, మోత్కూరు 20.8, ఆత్మకూరు 20.8, అడ్డ గూడూరు 18.0, యాదగిరిగుట్ట 11.8, రాజాపేట 7.0 ఎం ఎం వర్షపాతం నమోదయినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

'బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదు, బీజేపీకి ఆదరణ లేదు'

నవతెలంగాణ-బొమ్మలరామారం



బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదు, బీజెపికి ఆదరణ లేదని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బూత్ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీ బలాన్ని నిరూపించాల్సిన అవసరం ప్రతి ఒక్క కార్యకర్త పైన ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చీర్ల రాజేశ్వర్, మాజీ ఎంపీపీ తిరుపతిరెడ్డి, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ మోకు మధుసూదన్ రెడ్డి, ఎంపిటిసి హేమంత్ రెడ్డి,శ్రీహరి నాయక్, మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ, మర్రి భగవంతు రెడ్డి జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి దేశెట్టి చంద్రశేఖర్, బొబ్బిలి నర్సిరెడ్డి, యూత్ అధ్యక్షులు శ్రావణ్ ప్రసాద్ రెడ్డి, నాయకులు, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, యనగంట్ల వీరేశం, కూకుట్ల ఈశ్వర్ యాదవ్,నందురాజ్ గౌడ్, రామిడి రామ్ రెడ్డి, ఈశ్వర్, జూపల్లి లింగం,గ్రామ శాఖ అధ్యక్షులు పైలెట్ రాజేష్, జూపల్లి శ్రీకాంత్, తునికి మహేష్, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నుంచి దేశాన్ని విముక్తి చేద్దాం



- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్

నవతెలంగాణ-రాజాపేట

ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి మహమ్మద్ జహంగీర్‌ని గెలిపించి దేశాన్ని బీజేపీ నుండి విముక్తి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాజపేటలో ఏర్పాటు చేసిన ప్రచారసభలో పాల్గొని ప్రసంగించారు. దళిత, గిరిజన, బలహీన వర్గాలను దగా చేసిన బిజెపిని చిత్తుగా ఓడించాలని పేర్కొన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు మంగ నర్సింలు మాట్లాడుతూ బీజేపీని మళ్లీ గెలిపిస్తే రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు జరుగుతున్నాయన్నారు. గత పది సంవత్సరాలు పేదరికంని పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బబ్బూరి పోశెట్టి, సీపీఐ(ఎం) గుట్ట పట్టణ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, కటికల రామచందర్, పప్పోజు రాధమ్మ , మీసాల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



వేములూరు ప్రాజెక్టు ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని వినతి

హుజూర్‌నగర్ :వేములూరు ప్రాజెక్టు ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని హుజూర్‌నగర్ ఆర్డీవోకు యాత వాకెళ్ళ మచ్చ కార్మిక సంఘం నాయకులు బుధవారం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాజెక్టు హద్దురాళ్ళను పాతి ప్రాజెక్టు శిఖం భూమి ఆక్రమణకు గురికాకుండా చూడాలన్నారు.ఇప్పటికే 1600ఎకరాలు ఉన్న ప్రాజెక్టు 1000 ఎకరాలకు తగ్గిందన్నారు 600 ఎకరాల భూమి ఆక్రమణకు గురైందన్నారు.ఇటీవల నాగార్జునసాగర్ నీరు రాకపోవడంతో ప్రాజెక్టులో పూర్తిగా నీటి నిలువలు తగ్గాయన్నారు.ఇదే అదునుగా భావించిన పరిసరాలలో ఉన్న రైతులు పెద్దపెద్ద ప్రోక్లైన్లు బుల్డోజర్లను తీసుకువచ్చి చెరువు మట్టిని తోడి ఆ భూమిని తమ పొలాల్లో కలుపుకుంటున్నారన్నారు.ఈ విషయం గతంలో అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని విమర్శించారు.ఇప్పటికైనా అధికారులు ఈ ప్రాజెక్టు ఆక్రమణ కాపాడాలన్నారు.ఈ ప్రాజెక్టుల కింద నాలుగు వేల ఎగరాల భూమి సేద్యమవుతుందని లిఫ్ట్ ఇరిగేషన్లు కూడా నడుస్తున్నాయన్నారు.ఈ ప్రాజెక్టు పై ఆధారపడి వేలమంది మత్స్య కార్మికులు తమ వృత్తిని నిర్వహించుకుంటూ జీవనాధారం చేస్తున్నారన్నారు.వెంటనే అధికారులు స్పందించి ప్రాజెక్టు దురాక్రమణను ఆపాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో మత్స్యకారింక సంఘం మాజీ సొసైటీ అధ్యక్షులు ఈద నాగేశ్వరరావు, జొన్నలగడ్డ తిరుపతయ్య, చింత శ్రీనివాస్ ,పోకల అంజనేయులు, జొన్నలగడ్డ వెంకన్న, ఈద సతీష్, నాగుల్‌మీరా పాల్గొన్నారు.